THE ANDHRA PATRIKA, MADRAS.

ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

26-3-'51

ఆంధ్రపత్రిక

300259

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO.

40 క్షేత్రములు. కాశీయాత్ర 60 రోజులు.
19-4-51 తేదీన విజయవాడనుండి
బయలుదేరును.
3-వ క్లాసు రైలుఛార్జి, రెండుపూటలు భోజనముతో
టిక్కట్టు 1-కి రు. 310/-
10-4-51 తారీఖు వఱకే టిక్కట్లు అమ్మబడును.
కనుక అడ్వాన్సు సీటు 1-కి రు. 25/-లు ఈ దినుప
అడ్రసుకు పంపి తమ సీట్లు రిజర్వు చేసికొనుడు.
ఆర్గనైజరు: బి. బాలసంజీవయ్య,
కంభం (కర్నూలు జిల్లా).

Regd. No. M. 1118 సంపుటం 37. సంచిక నెం. 345 వికృతి సం॥ ఫాల్గున బ॥ తృతీయ సోమవారం 26-3-1951 విడిపత్రిక వెల 1 అణా.

యూలూనదీనిసమితి సేనచేరితేకొరియాయుద్ధంలో రష్యాప్రవేశం?

బ్రిటన్ ప్రత్యేక వాణిజ్య సౌకర్యాల రద్దు సమస్య

భారతప్రభుత్వం త్వరలోనే నిర్ణయానికి రాబోతున్నదని శ్రీ మెహతాబ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 24: బ్రిటన్ అనుభవిస్తూన్న ప్రత్యేక వాణిజ్య సౌకర్యాల (ఇంపీరియల్ ప్రిఫరెన్సెస్) విషయంలో ఆర్థిక స్థాయీ సంఘం చేసిన సూచనలను భారతప్రభుత్వం సత్వరమే పరిశీలించి, "సాధ్యమైనంత త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటుం"దని కేంద్ర వాణిజ్య పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ ఈ రోజున పార్లమెంటులో హామీ ఇచ్చారు.

భారతపన్నుల సవరణ బిల్లుపై చర్చలలో, ఇంపీరియల్ ప్రిఫరెన్సెస్‌ను ఇంకా అమలులో వుంచినందుకు శ్రీ రామనాథ్ గోయెంకా భారత ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆయన ప్రసంగం ముగిసిన తరువాత వాణిజ్యశాఖామంత్రి పై విధంగా చెప్పారు.

శ్రీ గోయెంకా ఇలా విమర్శించారు:— "ఇంపీరియల్ ప్రిఫరెన్సెస్ రద్దు చేస్తామని భారత ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా చెబుతున్నది. ఈ సౌకర్యాలు రద్దుచేయడానికి భారతదేశం కృతనిశ్చయమై ఉన్నది."

రక్షణ కల్పించనున్న కొన్ని సరకుల విషయంలో బ్రిటనుకు ఉన్న సౌకర్యాలు రద్దు చేయాలని కోరుతూ శ్రీ గోయెంకా ఒక తీర్మానం ప్రతిపాదించారు. ఆయన యింకా యిలా చెప్పారు:—

"ఈ సౌకర్యాలు ఆధారం చేసుకుని, తమకు ప్రయోజనకరమైన విధంగా వాణిజ్య ఒడంబడికలు జరుపుకొనడానికి బ్రిటన్ ప్రయత్నం చేస్తున్నది. ఈ ఒడంబడికలవల్ల ఇండియాకు నష్టం వస్తున్నది. స్టర్లింగు ప్రాంతానికి, డాలర్ ప్రాంతానికి జరుగుతున్న యుద్ధంలో బ్రిటన్ ఇండియాను ఎరగా ఉపయోగించుకుంటున్నది."

కాశ్మీరు విషయంలో బ్రిటన్ అవలంబించిన వైఖరిని విమర్శిస్తూ శ్రీ గోయెంకా ఇలా సూచించారు:—

"ఇతర దేశాలతోచేరి కాశ్మీరు వివాదాల పరిష్కారం కాకుండా చేయడానికి బ్రిటన్ అవరోధాలు కల్పిస్తున్నది. తమకు లాభం చేకూరే సందర్భాలలో ఇండియాకు ప్రతికూలంగా పనిచేయడానికి బ్రిటన్ సందేహించడం లేదు. ఈ రకమైన పరిస్థితులను పార్లమెంటు ఎంతమాత్రము సహించదు. ఆ సౌకర్యాలు వెంటనే రద్దుచేయాలి."

వాణిజ్యశాఖామంత్రి సమాధానం

వాణిజ్యశాఖా మంత్రి శ్రీహరే కృష్ణమెహతాబ్ ఇలా చెప్పారు: "బ్రిటన్ తోనే కాక ఇతరదేశాలతో ఉన్న వాణిజ్యసంబంధాలను కూడా భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఆర్థిక సంఘ నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఇప్పటి పరిస్థితిని పరిశీలించకుండా ఇంపీరియల్ ప్రిఫరెన్సెస్ తొలగిస్తామని చెప్పడం సాధ్యంకాదు. ప్రభుత్వం తన పరిశీలనను సత్వరమే ముగించి సాధ్యమైనంత త్వరలో ఒక నిర్ణయానికి వస్తుంది"

వాణిజ్యశాఖ డెప్యూటీ మంత్రి శ్రీ కర్మార్కర్ ఇలా చెప్పారు: "ఇంపీరియల్ ప్రిఫరెన్సెస్ అమలులో ఉంచడానికి ఇండియా ప్రతికూలంగానే ఉన్నప్పటికీ, పరిస్థితులు పూర్తిగా మార్పుచెందినకారణంచేత ఈసమస్యను కూలంకషంగాపరిశీలించవలసి ఉన్నది. స్వాతంత్ర్య సముపార్జనకు ముందు ప్రతికూలంగా ఉన్నామనే కారణంపై ఇప్పుడు కూడా ప్రతికూల వైఖరినే అవలంబించవలసిన పనిలేదు"

శ్రీగోయెంకా సవరణ తీర్మానాలను పార్లమెంటు నిరాకరించింది.

సముద్ర గర్భంలో పెద్ద పెట్రోలుగని

—(o)—

స్పేరిన్ రేవు (ట్రినిడాడ్), మార్చి 25: ట్రినిడాడ్ తీరంవద్ద ఒకబోట సముద్రం అడుగుననూ నెగనిఒకటి తగిలిందనీ, ఈ గని రోజుకు 150,000 పీపాల నూనె సప్లయి చేస్తున్నదనీ తెలుస్తున్నది. ట్రినిడాడ్‌కోస్తాలో సముద్రాంతర్భాగాన నూనె గనితగలడం యిదే ప్రథమం. పైసంవత్సరం కోస్తాప్రాంతాల్లోయితరత్రాకూడా ఎక్కడైనా నూనెగనులు తగులుతయేమో పరిశోధిస్తారు.

వాషింగ్టన్‌లోని సోవియెట్ వర్గాల సూచనలు

'ఫ్రెంచి ఇండియా రిఫరెండం'

అవకాశ పరిశీలన

మద్రాసు, మార్చి 25: దక్షిణభారతదేశం నందలి ఫ్రెంచి భూ భాగముల పరిస్థితులను పరిశీలించుటకు నియమింపబడిన ముగ్గురు తటస్థ పర్యవేక్షకులలో నొక్కడు మాన్యువల్ చాన్, ఫిలిప్పయిన్‌ద్వీప నివాసి మణిలా నుండి నేటి మధ్యాహ్నము యిచ్చటికివచ్చెను. ఇచ్చటినుండి ఆయన పుదుచ్చేరి వెళ్ళును. తక్కినవిద్దరు పర్యవేక్షకులు హోల్గర్ ఆండర్సన్, ఫాంకాయిన్ ఫెల్లార్డు (స్విస్) రేపుయిచ్చటికి వచ్చెదరని తెలియుచున్నది. వీరు ఫ్రెంచిఇండియాలో దాదాపు ఒక మాసంరోజు లుండి తమతమ దేశములకు వెళ్లెదరు. ఫ్రెంచి ఇండియా పరిస్థితులు జనవాక్యమును గైకొనుటకు అనువైనవిగా నున్నవా? లేవా? అను విషయమును తెలిసికొనుటకు తాము వచ్చుచుండెరని మాన్యువల్ చాన్ చెప్పెను. తాము యెట్టి నిర్ణయములూ చేయబోవుటలేదని, ఫ్రెంచి ఇండియా ప్రస్తుత పరిస్థితులగూర్చి అంతర్జాతీయ న్యాయస్థానమునకు తాము నివేదిక సంపెదరని ఆయన చెప్పెను. ఈ పర్యవేక్షకులను అంతర్జాతీయ న్యాయస్థానము నియమించెనా? లేక ఆ న్యాయస్థాన ఉపాధ్యక్షుడు వ్యక్తిగతంగా నియమించెనా? అని యడుగగా తాము అంతర్జాతీయ న్యాయస్థాన ప్రతినిధులుగా నుందురని, ఉభయ ప్రభుత్వములలో ఏ ప్రభుత్వములోను తమకు ప్రమేయముండదని తమకు తెలుపబడినట్లు చాన్ చెప్పెను.

మెకార్థర్ ప్రతిపాదనపై లేక్‌సక్సెస్ వ్యాఖ్యానం

ఢిల్లీ ఇటీవలచేసిన కొత్తసూచనను కూడా పెకింగు నిరాకరించిందట

న్యూయార్కు, మార్చి 25: 'విరోధి సేనానికి' జనరల్ మెకార్థర్ చేసిన సూచనను సమితిప్రతినిధులు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

ఈ సూచనవల్ల కొరియాలో సమితి ఆశయాలు నెరవేరుటకు ఆయన పెట్టుకొన్న లక్ష్యానికి దోహదం కల్గుతుందా? లేక అవరోధం అవుతుందా? అన్నది ముఖ్యమైన ప్రశ్నగా కన్పిస్తున్నది.

మెకార్థర్ ప్రకటనపై సమితి వర్గాలవారు ఒకవైపు తర్జనభర్జన చేస్తున్న ఈ సమయంలోనే, మరొకవైపున వాషింగ్టన్‌లోని సోవియెట్ వర్గాలవారు ఇంకొక వదంతిని లేవదీశారు. సమితిసేనలు యాలూనదిని సమీపించిన పక్షంలో, రష్యా కొరియాయుద్ధంలో ప్రత్యక్షంగా ప్రవేశిస్తుందన్నదే ఈ వదంతి. అప్పుడు రష్యాతో భీకరయుద్ధానికే తలపడవలసి వస్తుందని వీరి వ్యాఖ్య.

మెకార్థర్ సూచనను మొదటగా చూచినప్పుడు అంతాగూడా ఆయన ఇది పదుద్దేశంతోనే చేశాడని, చైనాను దురాక్రమణదారుగా ప్రకటించిన అనంతరం ఆరాజ్యంతో మంతనాలు జరపడం సమితికి సాధ్యం కాకపోయింది. కాబట్టి ఈ సూచనచేసి వుంటారని భావించారు.

కాని మళ్లా జాగ్రత్తగా ఆయన ప్రకటనను

(3-వ పేజీ చూడుడు)

'ఫ్రెంచి, పోర్చుగీస్ వలసభూభాగాలు ఇండియాలో విలీనంగాక తప్పదు'

గోవా ప్రజల సన్మానసభలో కేస్కార్ ఉద్ఘాటన:

త్వరలోప్రధానినెహ్రూవిస్పష్టప్రకటన చేయనున్నసూచన

బొంబాయి, మార్చి 24: 'భారత దేశమునందలి విదేశీయ భూభాగముల భవిష్యత్తు విషయమై ప్రధాని పండిత జవహర్లాల్ గారు త్వరలో ఒక ప్రకటన గావించునని భావింపబడుచున్నది. తమ దేశ భవిష్యత్తువిషయమై గోవా ప్రజలకుగల అనుమానములు నన్నిటిని ఆ ప్రకటన పటాపంచలు చేయును' అని భారతప్రభుత్వ వైదేశికశాఖ ఉపమంత్రి డా॥ కేస్కార్‌గారు గోవా జాతీయ కాంగ్రెసువారు తన గౌరవార్థమై చేసిన విందులో ఉపన్యసించుచు చెప్పిరి.

గోవాప్రజలు తమ సద్యో సమస్యలపై దృష్టి కేంద్రీకరించవలెనని, పోర్చుగల్ ఆధిపత్యమును తొలగద్రోయు కృషి జయప్రదమైన తరువాతి భవిష్యత్తు యెట్టిగా నుండునను విషయమై ఆందోళన పడవలదని డా॥ కేస్‌కరుగారని గోవాప్రజల్ని కోరిరి. 'తాము ఏ దేశముతో చేరవలెనో నిర్ణయించుకొను అధికారము గోవా వారికి సంపూర్ణముగా కలదు. గోవన్లు భారతదేశములో చేరగోరని యెడల వారిని భారతదేశము బలవంతముగా భారతదేశములో యెంతమాత్రమూ చేర్చదు. భారతదేశము విశాల హృదయయని, ఉదారయని మీ రెన్నటికిని మరువరాదు. సుదీర్ఘమగు భారతదేశ చరిత్రలో తన్నాశ్రయించిన వారిని నెవ్వరిని భారతదేశము ఒక్కసారియైనను వెలగొట్టి యుండలేదు. ఎవ్వరు బట్టినవారు వచ్చుటకుగాను భారతదేశము తన కవాటములను బాహాటముగా తెరిచియుంచెను. గోన్లు వాంఛించునెడల భారతదేశ జీవితములో వారికి స్థానముండును. తాము జయించి పరిపాలించుచున్న భూభాగములను ప్రజల యిష్టములేకుండా తమ చేతులలో నుంచుకొన వీలగునని వలసదేశముల పరిపాలకులు భ్రమపడుచున్నారు. వీరి తలంపులు భ్రమ ప్రమాదజనితములని చరిత్ర ఘోషించుచున్నది. కాలము, చరిత్ర తెమపక్షమున నున్నవని, భారతదేశము నందలి విదేశీయ భూభాగములు ఉత్తరోత్తర భారతదేశములో కలిసిపోవునని భారతప్రభుత్వమువారు స్పష్టముగా నమ్ముచున్నారు. ఈవిషయమై వారికి సంశయము అణుమాత్రమూ లేదు. ఈదేశములో భూభాగము వలవరచు విదేశీయ భూభాగములకును మధ్యనున్న అడ్డంకులు కేవలము కృత్రిమములు. వలసరాజ్యముల ఆధిపత్యమును ప్రపంచములో నెచ్చటా మేము అంగీకరించి యుండలేదు. విదేశీయుల పాలనలోనున్న దేశములు స్వతంత్రమగుటకు గూడ మేము చేయగలిగిన దంతయు చేసితిమి. ఇట్టియెడల ఈ ఉపఖండములో వలసదేశముల పరిపాలకుల విజయ ఫలితములను మేమెట్లు అంగీకరింపగలము. ఇట్లనుటవల్ల భారతదేశమునందలి విదేశీయ భూభాగములను దౌర్జన్యమువల్ల గాని, బలవంతమువల్ల గాని, జగడగొంటితనమువల్ల గాని కలుపుకొనెదమని యెన్నటికిని తలపజనరు. శాంతియుతముగా, రాయబారములద్వారా, అనునయమువల్ల ఈఫలితము చేకూరునని భారతప్రభుత్వమువారు విశ్వసించుచున్నారు. విదేశీయుల పరిపాలనలో నుండుటచేత వాటంతట అవి భారతదేశములో కలిసిపోవునని భారతప్రభుత్వమువారెప్పుడూతలచియుండలేదు. ఉభయ ప్రాంతముల ప్రజలు ఆర్థికముగాను, వైజ్ఞానికముగాను, జైజ్ఞానికేత్యాది విషయములలోను ఏకముటచేత ఈభూభాగములు భారతదేశములో కలియుట నిస్సంశయమని మేము నమ్ముచున్నాము." అని డా॥ కేస్‌కరుగారు చెప్పిరి.

నూతన సింధుమంత్రి వర్గ పదవీస్వీకారం

కరాచీ, మార్చి 25: నూతన సింధుమంత్రి వర్గమువారు నేడు ప్రమాణముచేసి అధికారము స్వీకరించిరి. బర్తర్‌పయిన మాజీ ముఖ్యమంత్రియు, సింధు ముస్లిమ్‌లీగు అధ్యక్షుడును అగు ఎమ్. ఏ. ఖురో కాజీ ఫజుల్లా స్థానే ముఖ్యమంత్రి పదవిని స్వీకరించును. ఈతగుప్పతికి నూతన మంత్రులందరు పూర్వమంత్రివర్గములోనివారే. సింధును బొంబాయి నుండి వేరుచేసినతరువాతి యేర్పడిన మంత్రి వర్గముల లోనిది 17 వది.

సింధురాష్ట్రంలో ఎన్నికలు

కరాచీ, మార్చి 25: ఈ సంవత్సరాంతంలో సింధురాష్ట్రంలో ఎన్నికలు జరుగవచ్చునని సింధు హోమ్‌శాఖామంత్రి కాజీ ఫజుల్లా ఈరోజున ప్రకటించారు.

ఇప్పటి సింధురాష్ట్ర శాసనసభ కాలపరిమితి వచ్చేఏడాది ఫిబ్రవరినెలలో అంతమౌతుంది.

త్వరలో ఎన్నికలు జరుపవలసినదని పాకిస్తాన్ ప్రభుత్వం సింధురాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్లు తెలుస్తున్నది. సింధురాష్ట్రం వయోజన ఓటింగు హక్కు ప్రాతిపదికపై ఎన్నికలు జరపడానికి అధికారం ఇచ్చే బిల్లుపై పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తు ఏప్రిల్ 11 వ తేదీన చర్చిస్తుందని కూడా విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఉత్తరకొరియాలో దక్షిణకొరియా గస్తీ సేనల ప్రవేశం

38-వ అక్షాంశాన్ని అనేకసార్లు అధిగమించినట్లు అధికార ప్రకటన

టోకియో, మార్చి 25: దక్షిణ కొరియా గస్తీదళాలు గత 24 గంటలలో చాల పర్యాయాలు 38 వ అక్షాంశరేఖ దాటి ఉత్తర కొరియాలో ప్రవేశించినట్లు దక్షిణ కొరియా సైన్య కేంద్ర కార్యాలయం ఈ రోజున ప్రకటించింది. ఈ ప్రకటనను అమెరికా అష్టమసైన్య కేంద్ర కార్యాలయం ఆమోదించింది.

అయితే ఎంతమంది దక్షిణ కొరియన్ సైనికులు అక్షాంశరేఖను అధిగమించినది ఆ ప్రకటనలో వివరించలేదు.

కొరియా మధ్యభాగంలో సమితి టాంకు దళాలు అక్షాంశరేఖకు రెండు మైళ్ళు చేరువగా ఉన్న ప్రదేశాలు చేరుకున్నవి.

సేవూల్‌కు ఈ శాన్యంగా 30 మైళ్ళలో ఉన్న చాంగ్‌పై ఆంగరిజర్వాయర్‌కు వాయవ్యంగా సమితి సైన్యాలను రెండు కమ్యూనిస్టు రెజిమెంట్లు చాల తీవ్రంగా ప్రతిఘటిస్తున్నట్లు అష్టమసైన్యం ప్రకటించింది.

అమెరికన్ పారాషూట్ సైనికులు దిగిన మున్సాన్ ప్రాంతంలో కమ్యూనిస్టు సైనికులు శతఘ్ని కాల్పులు జరుపుతున్నారు.

పెనామాకాల్వలో నడిచే నౌకల రక్షణ

విద్రోహచర్యల నివారణకు ట్రూమన్ ప్రత్యేక ఉత్తర్వు

వాషింగ్టన్, మార్చి 28: పెనామాకాలువ ప్రాంతంలో పడవలన్ను, రేవు సౌకర్యాలను సురక్షితంగా వుంచేటట్లు చూచుటకు వీలుగా అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ఖచ్చితమైన ఉత్తర్వులను జారీచేశారు.

ఈప్రాంతాలన్నీ విద్రోహుల విధ్వంసక చర్యల నుండి రక్షించడమే ఈఉత్తర్వుల యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

ట్రూమన్ తన ఉత్తర్వులలో ఆప్రాంతం గవర్నరుకు నౌకలుసోదాచేసే అధికారం, హార్బర్ సౌకర్యాలను పరిశీలించే అధికారం ఇచ్చారు.

'హిందూ మహాసభసభ్యులు మత దురభిమానాలకు అతీతులు కావాలి'

బెంగాల్ మహాసభ అధ్యక్షుడు ఛటర్జీగారి ఉద్బోధ

రాంపురహాట్, (బీర్భూం) మార్చి 24: బెంగాలురాష్ట్రహిందూమహాసభ అధ్యక్షులు యన్. సి. ఛటర్జీగారు నేడిక్కడ ఉపన్యసిస్తూ హిందూ మహాసభలో చేరినవారు మతసంఘాభిమానములకును, ప్రత్యేక సాంఘిక వర్గములకును అతీతముగా వ్యవహరించవలెనని హెచ్చరించిరి. దేశమంతటికి సంబంధించిన ఆర్థిక సాంఘిక సమస్యలను పరిష్కరింప బూనుకొనెడి యావద్భారత జాతీయ పక్షముగా ఉండాలి. అని నేడు భీర్భూమి జిల్లా హిందూ మహాసభ సమావేశమునకు అధ్యక్షతవహించిన సందర్భములో ఛటర్జీగారు పైరీతిగా హెచ్చరించుచు ఇట్లుచెప్పిరి. ఇప్పుడున్న ప్రభుత్వ వర్గమును తొలగించవలెనంటే దేశమంతటికి వర్తించెడి రాజకీయ పక్షముగా హిందూమహాసభ కాంగ్రెసేతర వర్గముల వన్నింటిని ఏకము చేయవలెను.

అ. భా. హిందూ మహాసభ అర్థవైజ్ఞానిక కార్యదర్శియగు జి. పి. దేశపాండేగారు మాట్లాడుచు ఇప్పుడు దేశములో ప్రజాసామాన్యమునకు ఏర్పడిన గురుతరమగు సమస్యలు సమసిద్ధముగా సంఘటించవని కొనియాడిరి. అనిగిరి మగాడు నాలుగేండ్లనుండి అధికారం వహించిన ప్రభుత్వ వర్గముచేసిన అవకతవకల వల్ల సంభవించినవి.

కమ్యూనిస్టులు ఎదురు దాడికి దిగితే మంచిదే'

టోకియో, మార్చి 24: ఇప్పుడు గనుక కొరియాలో కమ్యూనిస్టులు ఎదురుదాడులకు దిగితే అంతకన్నా అదృష్టం సమితిబలాలకు మరొకటి వుండబోదని లెఫ్టినెంట్ జనరల్ పర్ రిచర్డ్‌సన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. సేల్ బ్రిటిష్ యుద్ధ కార్యాలయంలో ప్రధాన శిక్షకుడు.

కొరియా యుద్ధరంగాన్నంతా సుక్ష్మగా పరిశీలించి ఆయన ఈ రోజున నే టోకియోకు వచ్చారు. టోకియోలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, జనరల్ రిడ్జివే అష్టమ సైన్యం బాగా పని చేస్తున్నదని, సేనాని యుద్ధపద్ధతికాన్ని తూ. చ. తప్పకుండా అనుసరిస్తున్నదని ఈ అనుసరించడంలో శత్రువులను విపరీత పన్థాలకు గురి చేస్తున్నదని ఆయన అన్నారు.

జనరల్ రిడ్జివే ఒక్కమాటయి తెలియకుండా ముందుకు దూకేటట్లు చేద్దామని సైనికవాదు ఎంతో ప్రయత్నం చేసారుగాని, ఆ ప్రయత్నాలు ఎంతమాత్రం సాగలేదని జనరల్ సేల్ అన్నారు.

రైల్వేబొగ్గుగనుల పరిస్థితి

చాలఅసంతృప్తికరంగా ఉన్నట్లు అంచనాలసంఘంవారిప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 24: రైల్వేల యాజమాన్యంక్రింద ఉన్న బొగ్గుగనుల పరిస్థితి చాల అసంతృప్తికరంగా ఉన్నదనీ, బొగ్గుగనుల వ్యాపారంలో వచ్చిన నష్టానికి ఎవరు బాధ్యులో నిర్ణయించవలసి ఉన్నదనీ పార్లమెంటు అంచనాల సంఘం ఈరోజున ప్రకటించింది.

అంచనాల సంఘ నివేదికను పార్లమెంటుకు సమర్పిస్తూ ఆ సంఘాధ్యక్షుడు శ్రీ అనంతశేయనం అయ్యంగార్ ఇలా చెప్పారు: "ప్రభుత్వం ప్రతిపాదించిన సప్లిమెంటరీ డిమాండును పార్లమెంటు ఆమోదించవద్దు వని అంచనాల సంఘం తలుస్తున్నది. కాని ఇదివరకు వచ్చిన నష్టాన్ని భర్తీ చేయడానికి ఇకముందు లాభం వచ్చే విధంగా బొగ్గుగనులు నిర్వహించడానికి ప్రభుత్వం తగిన ప్రతిపాదనలు చేయాలి."

రైల్వే బొగ్గుగనులకుగాను 30 లక్షల రూపాయలకై ప్రభుత్వం ప్రతిపాదించిన సప్లిమెంటరీ డిమాండుపై పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు, బొగ్గుగనులనష్టం విషయంలో సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. అందువల్ల ఈ విషయాన్ని కూలంకషంగా పరిశీలించి, పార్లమెంటుకు నివేదించే నిమిత్తం ఆ డిమాండును అంచనాల సంఘానికి నివేదించడమైనది.

శ్రీ అనంతశేయనం అయ్యంగార్ సమర్పించిన నివేదికలో ఇలా ఉన్నది:- రైల్వే బొగ్గుగనులు 1946-47, 1947-48, 1948-49 లలో వరుసగా 42.13, 36.8, 18.9 లక్షల రూపాయల లాభం ఆర్జించినవి. 1949-50 లో 83.1 లక్షల రూపాయల నష్టం వచ్చింది. వచ్చే ఏడాది 78.2 లక్షల రూపాయల నష్టం వస్తుందని అంచనా వేశారు.

ఇంతవరకు గనులనుండి 6 కోట్ల టన్నుల బొగ్గు బయటికి తీశారు. వచ్చే ఏడాదిలోగా మరి 5 కోట్ల టన్నులబొగ్గు త్రవ్వితీస్తారు. కాని, గనులసంస్థ 1950-51 లో 1 కోటి టన్నుల బొగ్గుమాత్రమే రవాణా చేసింది. ఇంతబొగ్గు రవాణా కాకుండా నిలువ ఉన్నప్పుడు ఇంకా గనులనుండి బొగ్గు తీయడంలో అర్థంలేదు.

"వాగన్ల సరఫరాపద్ధతిని ఇండియాబొగ్గు కనిష్టసరుకు మార్చుచేసిన కారణంచేత ప్రత్యేక సంస్థలకు లాభంవచ్చింది. రైల్వేబొగ్గుగనులకు నష్టంవచ్చింది. ఆయనచర్య ఫలితంగా 60 లక్షలరూపాయలు నష్టంవచ్చింది. ఆయన అట్టిచర్య ఎందుకుతీసుకున్నారో, దానిని మార్చుచేయమని ప్రభుత్వం ఎందువల్లఉత్తరువు జారీచేయలేదో, నష్టంవచ్చినప్పుడైనా ప్రభుత్వం ఆ విషయాన్ని ఎందుకుపరిశీలించలేదో తెలియదు.

శ్రీ గాడ్గిల్ సమాధానం

పనుల్శాఖామంత్రి శ్రీ ఎన్. వి. గాడ్గిల్ ఇలా సమాధానంచెప్పారు:-

"అదనపు పనివారిని తొలగించేముందు వారి కష్టసుఖాలను కూడా పరిగణించవలసి ఉన్నది. ఇరువురు ముగ్గురు పార్లమెంటు సభ్యులు కొన్ని బొగ్గుగనులుదర్శించి, అక్కడి పరిస్థితులపై అంచనాలసంఘానికి నివేదించడం మంచిది. ప్రభుత్వం తీసుకొనబోయే చర్యలన్నింటినీ అంచనాలసంఘానికి తెలియపరిచి, ఆ సంఘసూచనల దృష్ట్యాభావికార్యక్రమం నిర్ణయించడం జరుగుతుంది."

చర్చలుముగిసిన తరువాత 30 లక్షలరూపాయల సప్లిమెంటరీ డిమాండును పార్లమెంటు ఆమోదించింది. ఆ మొత్తానికిగాను రైల్వే శాఖామంత్రి ప్రవేశపెట్టిన అప్రాప్రియేషన్సు బిల్లునుగూడా పార్లమెంటు ఆమోదించింది.

కేరళ యూనియన్ రాజధానిలో రాజేంద్రబాబుకు ఘనస్వాగతం

తిరువనంతపురం, మార్చి 24: భారతప్రభుత్వాధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాదు నేడు సాయంకాలము 5-30 గంటలకు ఢిల్లీనుండి విమానమునుమీద తిరువాంకూరు సంస్థానమునకు విచ్చేసిరి. తిరువనంతపురము విమానాశ్రయములో వారు దిగగానే రాజప్రముఖులైన తిరువాంకూరు మహారాజావారును సంస్థాన మంత్రులును తిరువాంకూరు అసెంబ్లీ సభ్యులును వారికి స్వాగతమిచ్చిరి. వైమానిక శాఖవారికి విచ్చుకర్రలు మోగినవి. అనంతరము రమ్యముగా అలంకరించబడిన సభామంటపమునకు రాజప్రముఖులతో కలిసి రాజేంద్రప్రసాదుగారు వెంచేసిరి. కేరళ రాష్ట్రకాంగ్రెసు ప్రెసిడెంటు, జిల్లా కాంగ్రెసు కమిటీల ప్రెసిడెంట్లు శాసనసభ్యులు, పురపాలక సభ్యులు, ప్రముఖులైన అధికారులు పైనికాధికారులు పురప్రముఖులు అచట సమావేశమైరి. సభామంటపమునకు రాగానే పురపాలకాధ్యక్షుడు వారికి పూలమాల వేసెను. ముఖ్యమంత్రి కేశవనుగారు అచటకు విచ్చేసిన ప్రముఖులను రాజేంద్రప్రసాదుగారి కెరుకపరచిరి. ప్రజలు తిండోపతిండములుగా రస్తాల కిరుప్రక్కల నిలచి రాజేంద్రప్రసాదుగారికి జేజేలు పల్కిరి.

ఇల్లాలి కోపం ఇంటికి చిచ్చు!

ఖుల్నా (యూపుబెంగాలు), మార్చి 24: పాకిస్తాను ప్రాంతమైన తూర్పుబెంగాలులో ఖుల్నా జిల్లాలో చేరిన జాల్నా అనే గ్రామంలో ఒక గయ్యాళిభార్య భర్తలో కలహించి వాగ్వాదమువలో తృప్తిపడలేదు. లోపల అగ్గిపుల్లపేటను ప్రజ్వలించుచున్నందున తనచేలో పెలుగుచున్న లాంతరుబుడ్డీని భర్త పడున్న వైపుకు విసరివేసెను.

అదొక దోమతెరక్రింద పడుండియుండగా మండుచున్న ఆ లాంతరుబుడ్డీ మూలంగా దోమతెరకు నిప్పంటుకొనెను. వైకిలేచిన మంటలు ప్రక్కనున్న కిరసనాయిలు డిపోకు అంటుకొనెను. ఇంకేముందిగా ఆ మార్కెటు బజారు అంతా అగ్నిహోత్రమనుట స్వాహా అయింది. ఆ యిల్లాలి అగ్గిహస్తాలలో ఆదివిలంతా భస్మమైంది.

ఎన్నికలు శాసనసభల పద్దుపై అసెంబ్లీ చర్చ

సభ్యుల ప్రతిపాదనలకు సభానాయకుని సమాధానం

మద్రాసు, మార్చి 24: అసెంబ్లీ నేటి మధ్యాహ్నం సమావేశమైనప్పుడు 'శాసన సభల సద్దుపై నివేదిక' అమలు రుద్దేశించి మాట్లాడుచు మద్రాసు నగరములోనే ఓటర్ల జాబితాలో చేరి వున్నదీ లేనిదీ తెలుసుకొనుట కష్టముగ యున్నదనిరి. బహుభాషలుగల సమాజములో ఓటర్ల జాబితాలు సులభముగ అందుబాటులో వుండునట్లు చూడవలెననిరి.

శ్రీ ఎల్. వి. స్వామినాథన్ (రామనాథ్) సభ్యులకు సౌకర్యములు ఎక్కువ చేయవలెననిరి.

జనాబ్ ఆలీ బేగ్ (విజయవాడ) రాష్ట్రములో పార్లమెంటరీ డెమోక్రసీ విఫలమైనదనిరి. సక్రమముగ వ్యవహరించని ప్రతినిధులను పనుకకు పిలిపించే అధికారము వుండవలెననిరి.

శ్రీ వి. మునిస్వామినాయుడు (నీలగిరి) మాట్లాడుచు అస్పృశ్యతా నివారణకు శిక్షాపథకం చేహారైన పోలింగ్ బూత్ లన్నిటినీ హరిజన్ వాడలలో ఏర్పాటు చేయవలెననిరి. చిత్తూరు జిల్లాలో అరవలు ఎక్కువగ యున్నచోట ఓటర్ల జాబితాలను అరవములో కూడ అచ్చు వేయవలెననిరి.

జనాబ్ రజాఖాన్ (చిత్తూరు) రానున్న ఎన్నికల విషయమై ప్రతిపక్ష సభ్యులుచేసిన సూచనలను ప్రభుత్వమువారు అంగీకరించవలెననిరి.

శ్రీ నాగప్ప (కర్నూలు) మాట్లాడుచు స్పీకరు, డిప్యూటి స్పీకరుకు ప్రయాణఖర్చులు మంజూరు చేయవలెననిరి. కమిటీలలో హరిజనులకు అన్యాయము జరుగుచున్నది. ఓటర్ల జాబితాలలో హరిజనులు సవోదరులగ జరుగలేదు.

శ్రీ గోపాలరెడ్డి: కారణం?

కారణము మంత్రిగారికి తెలుసును. నేను చెప్ప నవసరంలేదు. హరిజనులు సరిగా నమోదుకానందున ఓటర్లను బట్టి నియోజక వర్గములను నిర్ణయించిన అన్యాయము జరుగుతుంది. కనుక జానాభాను బట్టి నియోజక వర్గములు ఏర్పాటు చేయవలెను. ఈ అన్యాయమును తొలగించని ఎడల కోర్టుకు వళ్ళి న్యాయము పొందవలసివస్తుంది. అసెంబ్లీ లైబ్రేరియన్ సెక్రటేరియట్ లైబ్రేరియన్‌కు ఇచ్చే జీతము ఇవ్వవలెననిరి.

జనాబ్ ఆలీహుస్సేన్ (ద. కెనరా) శాసన సభ కొత్త భవనమునకు ప్రస్తుతపు స్థలము ఏమాత్రమూ తగదనిరి. వచ్చే ఎన్నికలలో 1500 ఓటర్లకు 3 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయవలెననిరి.

శ్రీ కె. లింగరాజు (తూ॥ గోదావరి) మాట్లాడుచు స్పీకరును ఏసభ్యుడు అభినందించకుండా వుండలేరనియు, అభినందించిన చర్చిత చర్వణమే అవుతుందనిరి. మంత్రులు సభ్యుల ప్రశ్నలకు సమాధానము ఇచ్చునప్పుడు ప్రశ్నకు సమాధానమిచ్చిన భాగం టుండి, సభ్యులకు గడులుకన్న చిన్న చిన్న ఇళ్లు కట్టించిఇచ్చిన మంచిది. ద్విభాషా ప్రాంతములలో 20% జనమున్నచోట ఉభయ భాషలలో ఓటర్ల జాబితాలను ప్రకటించుట న్యాయము. హోసూరు తాలూకాలో 40% తెలుగు వారున్నారు. కెంగల్పట్, ॥ ఆర్కాటులలో కూడ బాగా తెలుగువారున్నారు. కనుక అక్కడకూడ ఓటర్ల జాబితాలను రెండు భాషలలో ముద్రించుట మంచిదనిరి.

శ్రీ పేలం సుబ్రహ్మణ్యం తిరువాతి శ్రీ కోటిరెడ్డి మాట్లాడుచు 1500 ఓటర్లకు రెండు బూత్‌లు చాలవనిరి.

శ్రీ ॥ కాశేశ్వరరావు (విజయవాడ) ప్రసంగించుచు స్పీకరు ఒక విలక్షణమైన వ్యక్తి యనిరి. చరిత్రాత్మకమైన రూలింగ్ లు అనేకము ఇచ్చిరి. డిప్యూటీ స్పీకరు కూడ సమర్థత ప్రదర్శించెననిరి.

శ్రీ కాశేశ్వరరావు సభానాయకుడు, ప్రతిపక్ష నాయకుడు, శాసనసభా కార్యదర్శిని అభినందించిరి.

ఈ సభవారు అనేక ముఖ్యమైన శాసనములు చేసిరి. కాని సెలెక్టు కమిటీలు వేయుటలో గ్రూపుతత్వము అనుసరించు చున్నారు. ప్రశ్నలకు సాధ్యమైనంత త్వరగ సమాధానము ఇవ్వవలెను. శాసన సభకు తాత్కాలిక భవనము కట్టుట మంచిది. ఆంధ్ర రాష్ట్రము ఏర్పడును. కనుక శాశ్వత భవన నిర్మాణము గురించి తరువాత చూచుకోవచ్చును. ఎన్నికలకు రంగులకు బదులు గుర్తులు వుంటాయి అన్నారు. ప్రధానమంత్రి దేశక్షేమము ఎన్నుకొనవలెననిరి. మంచి మాట యనిరి.

జనాబ్ మజీద్ (మదరాసు) యల్. యన్. గోపాలస్వామి వాట్లాడిన తరువాత డిప్యూటీ స్పీకరు అమ్మన్న రాజాగారు ప్రసంగించుచూ స్పీకరు, సభానాయకుని అభినందించిరి. ఒకప్పుడు స్పీకరు ఇంగ్లండు వెళ్లవలెననే వారు ఇప్పుడు ఇతరులు వచ్చి మన స్పీకరువద్ద పార్లమెంటరీ విధానము నేర్చుకొనవలెననిరి. అది వాస్తవము. నేను విదేశములకు బృంద కమిటీలు డిప్యూటి స్పీకరు విధులను చూచి రావలెనను కొన్నాను. నన్ను ఇంతగ అభినందించుటకు నేను చేసింది ఏమీ లేదు. నాకు ఏ విధమైన స్వేచ్ఛ స్వాతంత్ర్యము లేదనిరి.

శ్రీ గోపాలరెడ్డి సమాధానము

శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానము ఇచ్చుచు ఇట్లు చెప్పిరి: ఇది సభ్యులకు సంబంధించిన పద్దు అవటంవల్ల ఇతర డిమాండ్లమీద వలె స్వేచ్ఛగా మాట్లాడలేక పోయిరి. అల్ప సంఖ్యాకుల అభిప్రాయములకు విలువ ఇవ్వవలసిందే. అధిక సంఖ్యాకులు వారి విధానములను వారి ఎన్నిక బాధ్యతనులు వదులుకొనుటకు వీలు వుండదు. రాజ్యాంగము యొక్క జయాపజయములు రాజ్యము చేయు వ్యక్తులను బట్టి వుంటుంది. సింహావలోకనము చేసుకుంటే మనము చేసింది ఏమీ లేదని శ్రీ గోపాలరెడ్డి అనిరి. ఇంగ్లండులో కూడ 600 మందికి 100 కంటె మించి ఎప్పుడుకోరు విప్పనట్లు తెలుస్తుంది. ప్రతి పక్షమునకు ఎక్కువ అవకాశములు ఉంటవి. ప్రతిపక్షము బాధ్యత లేకుండా విమర్శించ వచ్చును. ప్రభుత్వ పక్షమునకు బాధ్యతవుంటుంది. అందువలన వారు కొంత నిగ్రహము చూపించవలసి వుంటుంది. కొన్ని కట్టే భవనములో కూడ అన్ని పొరపాటులు ఘంటాయనునోనదు. సభ్యులు వేదాంత భావములో తృప్తి పడుట మంచిది. నాస్తు అర్కాటు జిల్లాలో జాబితాలు అరవములో వున్నవి. చిత్తూరులో తెలుగులో వున్నవి. కెంగల్పట్ జిల్లా సర్వేపడు ఫిర్కాలో జాబితాలు తెలుగు అరవములో తయారు చేసిరి. ఈ విషయములో 1920 నుండి వస్తూవున్న ఆచారమునే అనుసరించినాము. ఎన్నికల కమిషన్ వుద్యోగులు ననుసరించి విశాఖపట్నం బళ్లారి జిల్లాలో జాబితాలు ద్విభాషము, కన్నడములో అచ్చు వేయ వలసి వచ్చింది. ఒరిసా ప్రభుత్వముకూడ బరంపురం మందలనుచోట జాబితాలను తెలుగులో అచ్చు వేయుచున్నారు.

ఓటర్లు ఎక్కువ దూరం నడవ అవసరము లేకుండా పోలింగు కేంద్రములు ఏర్పాటు చేయుదురు. 750 కి ఒక బూత్ పరిపోతుంది. అవసరమైన అదనపు ఏర్పాట్లు చేయవచ్చును. నవంబరు, డిశెంబరు ఎన్నికలకు మంచి తరుణము కాదనిరి. ఎన్నికల కమిషన్ ఒక టైం టేబుల్ ఇచ్చిరి. దానిలోకట్టా నవంబరు, డిశెంబర్లు వీలుగ వుండునని భావించినాము.

ఎన్నికలు ముస్పాతికమూను సీసములు డిసెంబరులోనే జరుగును. కనుక రాజకీయ పార్టీలు సిద్ధము కావచ్చును. ఎన్నికలు నిష్పాక్షికముగ జరుగగలవని హామీ ఇచ్చుచున్నాను.

బాలెటు కొగితెతుమీద నూర్కు చేయుట కన్న బాలెటు పెట్టుమీద గుర్తులు వేయుట మంచిది. ఎన్నికల కమిషన్ రంగులను అంగీకరించలేదు. ఒక పార్టీకి ఒకగుర్తు ఇవ్వరు. ఇద్దరు అభ్యర్థులు ఒకేగుర్తును కోరినప్పుడు లాటరీ వేసి ఎన్నికోద్యోగి నిర్ణయించెదరు.

డిప్యూటిస్పీకరు స్పీకరుతో సమానముగ అన్నా వుండవలెను లేదా సభ్యునితో సమానముగ వుండవలెను. డిప్యూటి స్పీకరు రెంటిలో ఏదో ఒకదానిని కోరుకొనవలెను. ఈ విషయము స్పీకర్ల సమావేశము పరిశీలించి నిర్ణయించవలెను. ఈ విషయము అంతా భవిష్యత్ డిప్యూటి స్పీకరుగురించి మాట్లాడుకుంటున్నామని చెప్పి కోతి ప్రతిపాదనను ఉపసంహరించు కొనవలెనని కోరిరి.

అంతటితో స్పీకరు సభను సోమవారం వరకు వాయిదా వేసిరి.

సేల్సు టాక్సు డిమాండ్

మదరాసు, మార్చి 24: నేడు అసెంబ్లీ శ్రీ జె. శివషణ్ముగంపిళ్లై అధ్యక్షతను సమావేశమైనప్పుడు ప్రశ్నోత్తరముల అనంతరము ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డి విక్రయముల పన్ను" పద్దుగురించి శనివారం జరిగినచర్చకు సమాధానము ఇచ్చుచు ఇట్లు చెప్పిరి. శ్రీ విశ్వనాథముగారు వాణిజ్యమండలివలలో పడిపోయి "ఒకేచోట పన్ను వేయవలెననిరి.

శ్రీ విశ్వనాథం: నేను ఏ వాణిజ్యమండలీలలోకి వళ్లలేదు.

వాణిజ్యమండళ్లు ఒకచోటనే పన్నువిధింపు ఉండవలెననిరి. శ్రీ వరదాచారి దానికి జవాబు ఇచ్చియున్నారు. ఈ విషయమును పలుమార్లు పరిశీలించి యున్నాము. మనము అనుసరించుచున్న పద్ధతి మంచిదనుకుంటున్నామనిరి. పాకిస్తాన్ మనలనే అనుసరించుచున్నది. యు. పి. లో సింగిల్ పాయంట్ పన్ను, టర్న్ ఓవరు పన్ను అమలులో వున్నది. సింగిల్ పాయింటు పన్నువల్ల ఆదాయము తప్పకతప్ప వచ్చేలాభము ఏమీలేదు. మంచో చెడ్డో మనమార్గమునే అనుసరించుచున్నారు. జీవనమాల్యమును దిగుమతిపన్ను తగ్గించి అయినా తగ్గించవలెనని విశ్వనాథం గారు సూచించిరి. మంచి సూచనయే. ఆర్థిక మంత్రులు ఆలోచించి ఈచర్యవలన అనేక ఫలితములు వుండునని రి. పలువురు సభ్యులు ఆహారపదార్థములను పన్నునుండి మినహాయించవలెననిరి. ఇందువలన రు 6 కోట్ల ఆదాయము తగ్గగలదు. ప్రజాహిత కార్యక్రమము వెనుకపడిపోతుంది. కనుక ఈ సూచనను అంగీకరించజాలము. తోళ్లు, చర్మములను పన్ను నుండి మినహాయించుటకు రివిన్యూబోర్డువారు పరిశీలించుచున్నారు. త్వరలోనే నిర్ణయమునకు రాగలము. బులియన్ వ్యాపారస్థులకు పిల్లినచోటల్లా లైసెన్సు తీసుకొన నవసరము లేకుండా ఒకలైసెన్సు ఇచ్చుట గురించికూడ పరిశీలించుచున్నాము. లాభముకొరకు ఉద్దేశించని హాస్టళ్లకు పన్ను మినహాయింపు ఇచ్చుటగురించి పరిశీలన జరుగుచున్నది. రివిన్యూ జిల్లాకు ఒక కమర్షియల్ టాక్సు ఆఫీసరును నియమించదలచినాము. అవసరమున్నచోట సిబ్బందిని హెచ్చు చేయుచున్నాము. సహాయార్థంచేయు ప్రదర్శనములకు అయ్యేఖర్చులనుమినహాయించి పన్ను వేయవలెనని శ్రీ విశ్వనాథముగారనిరి. ఏకేసుకు ఆకేసును పరిశీలించి మినహాయింపు ఇచ్చుట మంచిదని ట్రిబ్యునల్ ఏర్పడినది గావున పన్ను చెల్లించేవారి చిక్కులు చాల తగ్గగలవని కోతను ఉపసంహరించుకొన గోరిరి.

కోత తీర్మానము ఉపసంహరించుకొన్న తరువాత "విక్రయములపన్ను" పద్దు అంగీకరించబడెను.

మంత్రులవద్దకు ఆంధ్రరాష్ట్ర బక్కర్ కసాయ సంఘమువారి రాయబారము

మద్రాసు, మార్చి 24: ఇరవల అనంతపురములో ఆర్థికశాఖా మంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారివద్దకు ఆంధ్రరాష్ట్ర బక్కర్ కసాయ సంఘమువారు రాయబారము జల్లితము వృత్తిలో అమ్ముకపు సన్నును విధింపవద్దని వేడిరి. సాలు సరి 20 వేల రొళ్ళు-మూరకము మేరకు పన్ను విధింపు వుండదని శెలవిచ్చి, డిప్యూటి కమర్షియల్ టాక్సు ఆఫీసరుగారికి తను పుత్రులువులు జారీచేసియుండిరి.

అయినను అమ్మకం పన్ను శాఖవారు 1948 నుండి లెక్కలు హాజరు పెట్టమనియు, పన్నులు చెల్లించ మనియు నోటీసులు పంపియున్నారు. అందువలన ఆ సంఘ అధ్యక్షు. కార్యదర్శులు కె. గోవిందరాజులువాయుడు కె. ధర్మజి రావుగార్లు ఆర్థికమంత్రి, మద్యనిషేధశాఖా మంత్రి పండిత రెడ్డిగార్ల ఖర్దుగన ఈ విషయములు విన్నవించి, తెలుగోగడ ఉత్తరువును స్థానిక అధికారులచే అమలు జరిపించమని వేడిరి.

ఢిల్లీలో పర్మిట్లకై పాకులాడినట్లు ఆరోపణ

రంగాగారి ఖండన

మద్రాసు, మార్చి 21: నిన్నటి ఆంధ్ర పత్రికలో మంత్రివర్గ పక్షీయులలో, ఒకరు, తమపైచేసిన ఆరోపణను ఖండించుచూ, యన్. జి. రంగాగారు యిట్లు వ్రాయుచున్నారు:

"నా తాలూకు వారు కొందరు, పర్మిట్లు సంపాదించుటకోసం, ఢిల్లీ సెక్రటేరియట్ చుట్టూ తిరుగుచున్నారని, యీ విషయం, యన్. వి. నాయుడుగారి వద్దగితే తెలియగలదని, మంత్రివర్గ పక్షీయులలో ఒకరు అనినట్లు, నిన్నటి ఆంధ్రపత్రికలో, వ్యంగ్యధోరణిలో వారి ప్రత్యేక విలేఖరి వ్రాసిన విషయముచూచి నేను బాధపడితిని.

నాపై మోపబడిన యీ నింద సత్యదూరమని స్పష్టం చేయదలచాను. కేంద్రప్రభుత్వం నుండిగాని, రాష్ట్రప్రభుత్వముల నుండిగాని లైసెన్సులు, పర్మిట్లు పొందవలసినయే వ్యక్తిగతంగా నేనెట్టి సహాయము చేయలేదని, కనీసం నా పేరును గూడ వినియోగించు కోనీయలేదని ప్రజానీకమునకు స్పష్టపరచుచున్నాను. అయితే, బెజవాడనుండి ఎలువడే జన్మభూమి మద్రాసు నుండి నలువడే విజయప్రభ పత్రికల విషయంలోనూ, పుగాకు ఉత్పత్తిదారుల సంఘం విషయంలోనూ నేను కొంత సహాయపడిన మాట నిజమే. ప్రజా సంస్థలను బలపర్చవలెననే నా సహాయోద్దేశ్యం.

పుగాకు ఉత్పత్తిదారుల సంఘం విషయంలో ఒక వివాదం వచ్చినది. అప్పటికీ గూడా, కేంద్ర ప్రభుత్వం పుగాకు ఉత్పత్తిదారుల సంఘమునకిచ్చే అధికారము, దుర్వినియోగ పరుప బడునన్న భయం తెమకు లేదని, మద్రాసు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వమునకు తెలియ పరచింది. బారక్ రేకుల పంపిణీ బాధ్యతే పుగాకు ఉత్పత్తిదారుల సంఘమునకు యిచ్చినట్లయితే, సెంట్రల్ టుబాకో ఎక్సైజు డిపార్టుమెంటు వారు ధృవపత్రము యిచ్చే వారికే యివ్వవలెనని, నేను చెప్పితిని. తుచుకు రేకుల పంపిణీ బాధ్యతను, కేంద్ర ప్రభుత్వము, మద్రాసు ప్రభుత్వములే వహించినవి. అవసరమైనన్ని రేకులను కేటాయించవలసినదిగా కేంద్ర ప్రభుత్వమును తాము అడిగినా ప్రయోజనం కన్పించుటలేదు. కనుక మీరేపల్లి కేంద్ర ప్రభుత్వమును అడుగండి అని మద్రాసు ప్రభుత్వం, పుగాకు ఉత్పత్తిదారుల సంఘమునకు చెప్పిన తరవాతనే, నేను కేంద్ర ప్రభుత్వము వద్దకు యిందు నిమిత్తం వెళ్లవలసి వచ్చినది."

కేసరికుటీరం స్వర్ణోత్సవం

50 ఏళ్ళ సేవా ప్రశంస: ప్రముఖుల ప్రసంగాలు

మదరాసు, మార్చి 25: లోగ్ర, అమృత, అక్క మున్నగు పౌషధములు తయారుచేసి ప్రజాసేవచేయుచు 50 సం॥ గడపిన కేసరి కుటీరం స్వర్ణోత్సవం రాయపేట కేంద్ర కార్యాలయమున కడువైభవముగ నిన్న సాయంకాలము జరిగెను. హైకోర్టు జడ్జీలు పి. సత్యనారాయణరావు, రాజగోపాలను, బషీరు అహమ్మదు, ఉన్నతోద్యోగులను శ్రీ కొంతి రామమూర్తి, వి.వి. గిరి, మాగంటి బాపినీడు, మున్నగువారలు, శ్రీగద్దె రంగయ్యనాయుడు, డి. దేశికాచారిగార్లు తెదితెరులు పురపెద్దలనే కులు డా॥ కె. ఎన్. కేసరిగారిని అభినందించిరి. అతిథులందరకు అల్పాహారంబిందు జరిగినాక, కేసరికుటీరం ఆంధ్ర హైదరాబాదు ఒరిస్సా ఏజెంటులయిన సీతారామ జనరలు స్టార్సు (విజయవాడ)వారు కేసరిగారికిపన్నాల పత్రి మొసంగి, కేసరికుటీర స్వర్ణ ప్రతిమను బహూకరించిరి. కుటీర ఉద్యోగ బృందం కేసరిగారికి నుండి పూజామండపమును ఒసంగిరి. తరువాత పాటకచేరీ జరిగెను.

'జస్టిసు పార్టీ'

ఎన్నికలలో పోటీచేయు యత్నము

మదరాసు, మార్చి 24: జస్టిసుపార్టీ కార్యవర్గ సమావేశము నిన్న ఉదయం సెమోరియలు హాలులో జరిగినప్పుడు పి. టి. రాజనుగారు అధ్యక్షత వహించిరి. తమపార్టీ బ్రాహ్మణ సంఘమునకు విరోధమయినదను భావం పోగొట్టాలనియు, అందరికి సమానహక్కులు సౌకర్యాలుండి, అధికారాన కాశములన్నీ ఒకే వర్గమునకు ఉండరాదను సిద్ధాంతమునకు అంగీకరించు వారంతా యీ పార్టీలో చేరవచ్చునని యు తెలిపిరి. బ్రాహ్మణులను ప్రజాహిత కార్యములనుండి తొలగింప వీలులేదు కనుక, వారిలో ఏదో ఒక ఒడంబడికకు వచ్చుటకు మంచిదనిరి. ఈ పార్టీని యావద్భారత సంస్థగ చేయుటకు యిప్పుడవకాశములు లేవు. కనుక, యీ రాష్ట్రమునందు మాత్రమే పని చేయుటకును, వచ్చే యెన్నికలయందు పోటీ చేయుటకు, తన కార్యక్రమం నిర్ణయించి. పార్టీ సర్వ సభ్య సమావేశము మే 6, 7 తే. లందు జరుపుటకు తన కృషిచేయ ఒక ఉపసంఘము నియమించబడెను.

అస్సాంలో గుడ్సుబండి 25 వాగన్లు బోల్తా

ఫైర్‌మెన్‌కు గాయాలు

లక్నో, మార్చి 24: అస్సాం రైల్వేలైనులో కిషిన్‌గంజ్-సిల్చారుమధ్య నున్న పంజ్ పారా స్టేషనువద్దకు ఒకగుడ్సు రైలు బండి సమీపించుచుండగా నిన్న పట్టాలతోలగి 25 వాగనులున్ను, మూడు కిరసనాయలుబండ్లను తత్క్రిందుగా పడిపోయెను. ఇంజనులోని రెండవ ఫైయర్ మెనుకు దెబ్బలుతగిలెను. వంటనే ప్రథమచికిత్స చేయబడెను. ప్రక్కను మరొకలైను వంటనే వేయబడెను. ఒక పాల్టనింజగ్రేయిను ఆ లైనుమీదుగా నేడు సాయంకాలము 5-20 గం. లైను సుస్థపెట్టలు తిలక్రిందియిపడుటకు కారణం తెలియదు.

ఆంధ్రకాంగ్రెసు ఎన్నికలు

వెంకట్రావుగారికి రంగాగారి సమాధానం

మదరాసు, మార్చి 24: శ్రీ యన్. జి. రంగాగారిల్లు ప్రకటించు చున్నారు:—

వివిధ జిల్లా కాంగ్రెసువారులు పలువురు నిన్న మదరాసులో సమావేశమై చేసిన తీర్మానమును వారి అభీష్టమును ఆంధ్ర ప్రజలు గమనించిరి. శ్రీ వెంకటరావుగారు మావలె శ్రీ ప్రకాశంగారి నాయకత్వమునకు అంగీకరించునది లేనిదీ తెప్పకుండా మధ్య పెట్టుచున్నారు. వారి ప్రకటనవల్ల సమైక్య నాయకత్వాన్ని వారు కాంక్షించినట్లు వల్లడి అవుచున్నది. విభిన్న వర్గాలమధ్య సామరస్యము కుదురుటకూడ వారి కిష్టము లేనట్లు తెలుస్తున్నది. కోర్టులకు వళ్లకూడదని ఆంక్ష వున్నా దానాలు వేసి ఘనమారు 23 స్థానములకు ఎన్నికలు జరుగకుండా చేసిరి. ఎన్ని అసౌకర్యములు వున్నా, మంత్రులు పలుకుబడిని వినియోగించుచున్నా ప్రతినిధులను సమ్ముకొనిపోటీ చేయుటకుసిద్ధపడినాము.

క్రమశిక్షణ అంటే వెంకట్రావుగారి అభిప్రాయములో ఏమిటో ప్రజానీకమునకు తెలిసినదే. కాంగ్రెసువారులలో అవిధేయతను ఎవరు ప్రేరేపించినదీ అందరికీ తెలుసును. మంత్రిత్వమునకు రాజీనామా నివ్వకుండా అధ్యక్షుతకు పోటీ చెయ్యమని మంత్రిని ప్రోత్సహించుట, కాంగ్రెసులో ఉన్నతస్థానములో వుండి ఒక పక్షముగ పని చేయుట కాంగ్రెసువారులగ శ్రీ వెంకటరావుగారు ఆయన స్నేహితులు ప్రదర్శించుచున్న కాంగ్రెసునీతిని ఎవ్వరూ హర్షించరు.

ఇవ్వాళే ఉదయం శ్రీ రంగాగారు ప్రకాశంగారిని కలుసుకొని సంప్రదింపులు జరిపిరి. ఈ నెలాఖరుకు ప్రకాశంగారు విశాఖపట్నం, శ్రీకాకుళము జిల్లాలలోను, ఇతర జిల్లాలలోను పర్యటించ దలచిరి.

నాయకులతో పశ్చిమ కృష్ణావారి రాయబారాలు

శాంతిదౌత్యం విఫలమైనట్లే!

నెన్నపట్నం, మార్చి 24: పశ్చిమ కృష్ణా నాయకులైన అన్నే అంజయ్య, కొడాలి సంకటరత్నం, పేట బాపయ్యగారలు నిన్న మొన్న ప్రకాశం, రంగా, చంద్రమౌళిగారలను సందర్శించి రాజీ మార్గములనుగూర్చి సంప్రతింపులు జరిపిరి. గాని వారు ఏ నాయకునివద్దకు వళ్ళినను మేము పోటీకి సిద్ధమగుతున్నాము. మీరు ఎటుచేరుతారో చెప్పండి అని వారు ప్రశ్నించినటుల తెలియుచున్నది. వారి రాజీయత్నములు భగ్నమైనట్లు అభిజ్ఞ వర్గములవారు తెలుపుతున్నారు.

నేటి మధ్యాహ్నం అంజయ్య ప్రభృతులు అల్లూరి సత్యనారాయణరాజు, మల్లి పూడి పల్లంరాజుగారలతో చాలాసేపు చర్చచేసిరి. అనంతరం వారు కాశేశ్వరరావుగారినీ కలుసుకొని కృష్ణాజిల్లా సభ్యులు ఒకేమార్గమును త్రొక్కవలసిన అవసరమున సంప్రదింపులు జరిపిరి.

ఆపైనవారు మంత్రులు చంద్రమౌళి, నీలం సంజీవరెడ్డి, వెంకట్రావుగార్లను సందర్శించిరి. పి॥ కృష్ణా నాయకులు సాయంత్రం బయలుదేరి బెజవాడకు వెళ్లిపోవుచున్నారు.

అంజయ్య ప్రభృతులు రంగాగారితో ఉండుటకు వీలులేదని ప్రకాశం, రంగాగారలకు స్పష్టంగా నివేదించినట్లు మంత్రివర్గ పక్షమున చేరేదమని తెలిపినట్లున్ను అభిజ్ఞ వర్గములవారు తెలుపుచున్నారు. మొన్న సమావేశంలో వారు రంగాగారికి వ్యతిరేకంగా బహిరంగంగా మాట్లాడినా తమను ఇంకా విడవలేదని అవతలివారొకరు చెప్పిరి.

వారి రాజీయత్నములు విఫలమైనందుకు చాలా విచారించు చున్నారనియు ఎప్పటికైననూ ఆంధ్రకాంగ్రెసు వాదులందరూ ఏకమైనగాని మోక్షము లేదని వారు తెలచుచున్నారనియు వారి అంతరంగికులు తెలుపుచున్నారు.

శివారెడ్డి ప్రభృతుల వైఖరి

బి. వి. సుబ్బారెడ్డిగారు సంజీవరెడ్డిగారితో రాయలసీమ ఐక్యవ్యవహారముల సంప్రదింపులు ముగించినమీదట శివారెడ్డి మున్నగు వారిని చూచిరి. పి. శివారెడ్డిగారు పల్లంరాజు ప్రభృతులను కలుసుకొనిరి.

నిర్వాసులకు పింఛనులు

మదరాసు, మార్చి 24: పించనుల ట్రాన్సఫర్ సందర్భమున ఇండియా పాకిస్తాన్‌ల మధ్య లావాదేవీలు తేలువరకు నిర్వాసులకు పింఛనులు చెల్లించు ప్రస్తుత విధానమును 1951 సెప్టెంబరు 30 వరకు పొడిగించుటకు ఇండియా ప్రభుత్వమువారు నిశ్చయించిరి.

భారత స్కౌట్ సంఘంలో మద్రాసు గరల్ గైడ్సు సంఘ విలీనం

మద్రాసు, మార్చి 23: మద్రాసురాష్ట్రంలో భారతస్కౌట్స్, గైడ్సు, సంఘ కార్యదర్శి, వి. యస్. రత్నసభాపతిగారు యిట్లు తెలుపుచున్నారు.

"ఇరవల అఖిలభారతగరల్ గయిడ్సు సంఘమునారు లక్నోలో సమావేశమై చేసిన తీర్మానంప్రకారం యీరాష్ట్రంలోని గరల్ గైడ్సు సంఘము భారతస్కౌట్ అండ్ గయిడ్స్ సంఘంలో విలీనం చేయబడినది. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సంఘంలో గైడ్స్ సెక్షన్‌కు కమిషనరుగా నియోగింపబడిన శ్రీమతి యం. యన్. క్లబ్బువాలా చార్జీ ఘుచ్చుకొనినది. ఆమె ప్రస్తుతం భారతదేశంలో దేవంగున డివిజనల్ కమిషనర్ శ్రీమతి రాజమన్నార్ గైడ్స్ కమిషనర్ విధులను నిర్వర్తించను మద్రాసు గరల్ గైడ్సుతోలూకు ద్రవ్యము, వస్తువు, అన్ని భారత స్కౌట్సుసంఘంపరం చేయబడెను.

భారత స్కౌట్స్, గైడ్స్ సంఘ కమిషనర్లు, కార్యదర్శులు, రేపుఆదివారం సాయంత్రం ఏడ్లాక్ పార్కులో సమావేశమయ్యెదరు. భారత స్కౌట్స్, గైడ్స్ అధ్యక్షురాలు యేర్పడిన నూతన వ్యవస్థలోని, స్కౌట్స్, గైడ్స్ కార్యక్రమం సరించి సమావేశంలో చర్చింపబడును.

ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గ ఎన్నికలు

మంత్రివర్గపక్షప్రచారంపై విమర్శ

మద్రాసు, మార్చి 25: రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గ ఎన్నికల సందర్భంలో, మంత్రి వర్గపక్షీయులవారు చేయుచున్న ప్రచారమును విమర్శించుచూ, సి. తిమ్మారెడ్డి, వై. ఆదినారాయణరెడ్డి, యన్. వి. నాయుడు, పొలకల రామచంద్రారెడ్డి, కె. రామకృష్ణమ్మ, పల్లా సుబ్బారాయుడు, యన్. రామిరెడ్డి, బి. వి. శివారెడ్డిగారలు సంయుక్తంగా ఒక ప్రకటన చేసిరి. ఆ ప్రకటనలో నేటి ఎన్నికలలో సిద్ధాంతాలు, నీతి న్యాయము ఆప్రధానమైనవనీ, బస్సురూట్లు, ఉద్యోగాలు మొదలగునవి ప్రభుత్వంద్వారా ప్రసాదించి, ఓటర్లు సంపాదించగలమని మంత్రివర్గంవారు ఆశించు చున్నట్లున్నదని వారనిరి. మంత్రివర్గపక్ష అభ్యర్థిగా నిలచిన సంజీవరెడ్డిగారికి, స్వంతజిల్లా అయిన అనంతపురంలోగాని తదితర రాయలసీమ జిల్లాలలోగాని మెజారిటీ అనంభవమున్నట్లు తెలిపిరి. పి. సి. సుబ్బారెడ్డి, శ్రీ చెంగల్వరాయనాయుడుగారలు, యి బ్బల రాయలసీమ యాత్రానంతరం చేసిన ప్రకటన విమర్శించుచూ, వీరు యీ యాత్రా సందర్భంలో, యెవరినీ చూడలేదనీ, ఉత్తరాదివారిని మస్కా పెట్టుటకే ఆ ప్రకటన చేశారని అనిరి.

ఏప్రిల్ మొదటి నారం సోంపేట ఎన్నికలు

మద్రాసు, మార్చి 25: సోంపేట బారువ నియోజకవర్గము దానా ఏప్రిల్ 12 వ తేదీన కోర్టులో విచారణకు రాగలదని ఆంధ్రపత్రిక పాఠకులకు విదితమే. కాని ఇంజంక్షన్ రద్దుఅయినందున ఏప్రిల్ మొదటివారములో మిగత మూడు స్థానములతోపాటు, పాటిల్ గారు ఎన్నికలు జరుపుటకు ఉత్తర్వు చేసెదరని తెలియుచున్నది.

శ్రీకాకుళం, విశాఖజిల్లాల్లో ప్రకాశంగారి పర్యటన

విజయవాడ, మార్చి 25: కాంగ్రెసు సంస్థను పునీతము చేయు మార్గములను అన్వేషించు ఉద్దేశముతో టంగుటూరి ప్రకాశం పంతులుగారు 29 నుండి విశాఖపట్నము, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటించనున్నారు. వీరితో పాటుశివారెడ్డి, శంకరరెడ్డి, కడప రామసుబ్బమ్మ, తెన్నేటి విశ్వనాథం, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, దుగ్గిరాల బలరామకృష్ణయ్య ప్రభృతులు కూడా పర్యటించెదరు. ఈ సందర్భములోనే ఆయా ప్రదేశములలోని ఆహారపరిస్థితులు, చేనేత పరిస్థితులు, బర్మా కొందికీసులు మొదలగు ఇతర పెద్ద వ్యవసాయిక, కార్మికుల జీవిత సమస్యలను కూడా ఈ బృందమువారు అవగత మొనర్చుకొందురు.

ప్రకాశంగారు 28న మదరాసులో బయలుదేరి 29 కి తునికివచ్చి అచ్చట మధ్యాహ్నం 3 గంటలకు తూ. గోదావరిజిల్లా కాంగ్రెసు సేవకులతో చర్చలు జరిపెదరు. అచ్చటి నుండి నాటి సాయంకాలం 7 గంటలకు కౌరులోవిశాఖపట్నంవెళ్ళి రాత్రి 9 గంటలకు బహిరంగసభలో ఉపన్యసించెదరు. తదనంతరము విశాఖజిల్లా కాంగ్రెసు సేవకుల సమావేశము జరుగగలదు. 30, 31, ఏప్రిల్ 1 తేదీలలో విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటించెదరు.

అండమాన్ల అభివృద్ధి

న్యూఢిల్లీ, మార్చి 25: అండమాన్ దీవులను నివాసయోగ్యంచేసి పాకిస్తాన్‌నుండి బర్మానుండి వచ్చిన భారతీయ కాందిశీకులకు అక్కడ స్థిరావాసాలు కల్పించే నిమిత్తం భారతప్రభుత్వం పంచవర్ష ప్రణాళిక ఒకటి తయారుచేసింది. అండమాన్‌దీవుల దక్షిణ మధ్యభాగాల్లోని అడవులను ఇరికి 30 వేల ఎకరాలమేర బాగుచేసి 60 వేల కుటుంబాలకు అక్కడ ఆశ్రయం కల్పించాలని ప్రభుత్వం వుద్దేశం. 1951-52 వ సంవత్సరానికి ఈ కార్యక్రమంకింద బడ్జెటులో 12217000 రూ. ప్రత్యేకించ బడినవి. ఇందులో 56 లక్షలు అడవుల అభివృద్ధికై వినియోగించ బడుతుంది.

బంజరుభూములను సాగుకు తీసుకురావడానిక

కొక్కిరిపల్లిలో ఆహార ధాన్యముల లూటీ

ఎలమంచిలి దగ్గర సంఘటన

విశాఖపట్టణం, మార్చి 25: యలమంచిలికి 8 మైళ్లు దూరంలోవున్న కొక్కిరిపల్లి గ్రామంలో రెండు దుకాణాలలో జొరబడి పేసలు, మెట్టపైరులు, బెల్లం లూటీ చేసినారను నేరముపై 60 మందిని నేడు పోలీసులు అరెస్టుచేసిరి. గత శుక్రవారమునాడు ఈజట్టు అంగళ్లలో జొరబడి తిండిగింజలను, ఇత్తడి పాత్రలను అపహరించినట్లు వార్త అందిన వెంటనే అనకాపల్లిలోవున్న 2 రిజర్వుపోలీసులజట్లు, ఇచ్చటినుండి మరి 2 పోలీసుజట్లు అగ్రహారమునకు జేరినవి. ఇద్దరు వ్యాపారులు గ్రామప్రాంతముల రేషనింగురద్దుకుపూర్వము ఈధాన్యములను కొనిలువయుంచుకొని, ఇప్పుడు ఆ సరుకును అమ్మ నిరాకరించిన ఫలితముగా ఈలూటీజరిగినదని అధికారవర్గములద్వారా తెలియవచ్చినది ప్రభుత్వమువారి ఆహారధాన్యముల గిడ్డంగులుగూడా లూటీచేసెదమని ఎవరో కొన్ని పోస్టర్లను అంటించిరి. పరిస్థితి యిప్పుడు పూర్తిగా అదుపులోనికి వచ్చినది. జిల్లా సర ఫరాధికారి ఎలమంచిలికివెళ్లి దర్యాప్తులుకొన సాగించుచున్నారు. (స్వ. వి.)

డమాస్కస్‌లో అమెరికన్ మంత్రిగృహంలో ప్రేలుడు

డమాస్కస్, మార్చి 25: డమాస్కస్‌లోని అమెరికన్ మంత్రిగృహంలో నిన్న రాత్రి బాంబుప్రేలియనపిఇంటికి కొంతదెబ్బ తగిలింది. ఎవరికి గాయాలు తగలలేదు.

అమెరికా మధ్యప్రాచ్యశాఖామంత్రి జార్జి మెక్‌గీ ఆప్రేలుడు సంభవించిన తరువాతి 15 గంటలకు అకస్మాత్తుగా మండి ఖెయిరూట్‌కు బయలుదేరినారు.

బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు ప్రముఖుల ఎన్నికల సన్నాహములు

బొంబాయి, మార్చి 25: బొంబాయిరాష్ట్రములోని శాసనసభ రాష్ట్రీయ కాంగ్రెసు పార్టీ కాంగ్రెసు ప్రముఖులు నూన్న, బొంబాయి ప్రభుత్వమంత్రులున్ను కలిసి ఆదివారమునాడు సమాలోచనలు చేసిరి. ఈ సమావేశమునకు, బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ బాలాసాహెబ్ ఖేరు నిన్నరాలేదు, నేడు సభకు వచ్చినారు.

ఈ ఎన్నికల సందర్భములో కాంగ్రెసు అభ్యర్థులు, ప్రభుత్వమును కలిసి సన్నిహితముగా పనిచేయుటకు తీర్మానించి ప్రచారకార్యక్రమము చేయవలెనని నిర్ణయించినట్లు నిశ్చయింపబడెను. కాంగ్రెసు అభ్యర్థుల ఇంతవరకు పాటించిన క్రమశిక్షణ కార్యక్రమమును ప్రజలకు తెలియచెప్పవలెను. అందు "కాంగ్రెసు విజయ విశదములు" అనే గ్రంథము ప్రచురించుట. ఈ ప్రచారానికి కొంతడబ్బు వసూలు నిమిత్తమింపబడుతుంది. సన్నిహితముగా పనిచేయుటకు ఇంతవరకు పాటించిన క్రమశిక్షణ కార్యక్రమమును ప్రజలకు తెలియచెప్పవలెను. అందు కొరకై సమన్వయ కమిటీ ఏర్పాటు కావలెనని సూచింపబడెను. ఈ కమిటీలో 4 రాష్ట్రీయకాంగ్రెసు కమిటీల అధ్యక్షులును, ముఖ్యమంత్రి, బొంబాయి మంత్రియును 4 రాష్ట్రీయ కాంగ్రెసుకమిటీల తరపున 4 గురు ప్రతినిధులు ఉందురు. ఈ కమిటి ఎన్నికలప్రచారానికి ఏర్పడిన అధికార కమిటీగా నుండును.

బొంబాయిలో వరి ఉత్పత్తికి తీవ్రతర కృషి

బొంబాయి, మార్చి 25: బొంబాయిలో బియ్యానికి ఇతోధికంగా ఉత్పత్తి చెయ్యడానికి ప్రభుత్వం పథకాలు తయారు చేసింది. ఇందునిమిత్తం భారతప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి 70 లక్షల రూ. అప్పు కూడా ఇచ్చిందనీ బొంబాయి వ్యవసాయశాఖ కార్యదర్శి డి. ఎన్. మెహతా యీ వేళ అక్కడ వెల్లడించాడు.

కేంద్రప్రభుత్వ ధాన్యం సప్లయి వివరాలు

న్యూఢిల్లీ, మార్చి 25: మార్చి 15 వ తేదీతో అంతమైన వారంలో భారత ప్రభుత్వం మద్రాసు రాష్ట్రానికి 7000 టన్నులు బొంబాయికి 12,000 టన్నులు ఉత్తర ప్రదేశానికి 17,400 టన్నులు, తిరువాన్కూరు కొచ్చిన్‌కు 12,000 టన్నులు, బీహారుకు 12,000 టన్నులు, పశ్చిమ బెంగాలుకు 7,600 టన్నులు ఆహారధాన్యం సప్లయి చేసింది.

జపానుకు అమెరికా ముడిసరుకు సప్లయి

టోకియో, మార్చి 24: పశ్చిమ ప్రజాస్వామ్యాలకు జపాను వస్తూత్పత్తి కర్మాగారంగా మారుతున్నదని టోక్యో వార్తాసంస్థ ప్రకటిస్తున్నది.

యుద్ధానికి అవసరమైన ట్రక్కులు, రవాణాసామగ్రి, మొదలైన వాటిని తయారు చేయడానికి అమెరికా జపానుకు ముడిపదార్థాలను కేటాయిస్తుందని, తెలుస్తున్నది.

ఈ విధమైన కార్యక్రమంపట్ల జపాను ప్రభుత్వవిధానం ఎట్లావుంటుందో ప్రధాని యోషిడా వివరించవున్నారు. జపాను ఉత్పత్తిస్థాయిని నిల్పడానికి వీలుగా ప్రభుత్వం ముడిసరుకులను సంపాయిస్తుంది అని ఆయన అన్నారు.

జపాను తయారుచేసే ఈ సరుకులకు డాలర్లలో డబ్బు చెల్లిస్తారని గూడా తెలుస్తున్నది. అంటే జపాను డాలర్ సంపాదన పూర్తయ్యేంకన్నా అధికమౌతుందని అర్థం.

'మానవత్వం నశించకుండా చూడడం ప్రపంచ ప్రజలవిధి'

ఆధునిక పరమాణు యుగ సమస్యలు: పండిత నెహ్రూ ఉద్బోధ

సమితి వైజ్ఞానిక విద్యాశాఖ భారత సహకారసంఘ సమావేశంలో ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 24: "మానవజాతి నశిస్తుందనే మహాభయం ఒకవంక పీడిస్తున్నది. మరొకవంక ప్రపంచం నిలచివుంటుందనే ఆశాభావంకూడా అంతే బలవత్తరంగా ఉన్నది. ఆశ నిరాశల సంఘర్షణలో మానవజాతి మనుగడకు జరుగుచున్న మహాపోరాటంలో మానవత్వం అడుగంటకుండా చూడడం మన విధి. లేకపోతే ఈ పోరాటం గడచి ప్రపంచంలో మిగిలి వుండేవారికి మానవత్వం ఉండకపోవచ్చు" అని భారతప్రధాని పండిత నెహ్రూ ఈరోజున ఉద్బోధించారు.

ఐక్యరాజ్యసమితి విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంఘంతో సహకరించడానికి స్థాపించబడిన భారత జాతీయ సంఘ ద్వితీయ సమావేశానికి నేటి సాయంకాలం ప్రారంభోత్సవం చేస్తూ ప్రధాన మంత్రి పైవిధంగా చెప్పారు. ఈ సమావేశంలో విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంఘం డైరెక్టర్ జనరల్ డాక్టర్ జెయిమ్, టి. బోడెట్ కూడా పాల్గొన్నారు.

పండిత నెహ్రూ తమ ప్రారంభోపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు:- "ఈనాడు ప్రపంచంలో అంతటా ఆశాభావానికి, భయానికి సంఘర్షణ జరుగుతున్నది. లీగ ఆఫ్ నేషన్స్ శాంతియుతంగా వ్యవహరిస్తున్న కాలంలో శాంత్యభ్యుదయాలు చిరస్థాయిగా ఉంటాయనే ఆశాభావం ప్రపంచంలో ప్రతి వారికి కలిగింది. కాని, ఇతరశక్తుల ప్రభావంవల్ల ఆ ఆశలు తుడిచిపెట్టుకొని పోయినవి.

"ఈనాడు కూడా ఇలా అదేవిధంగా మనవశంలో లేని శక్తులప్రభావంవల్ల మన ఆశలు కూడా నిరాశలుకావచ్చు. మన కృషిఅంతానిరర్థకం కావచ్చు. అయినప్పటికి ఆ శక్తులను నిరోధించడానికి, మన నాగరికతను, సంస్కృతిని రక్షించుకొనడానికి కృషిచేయడం మన విధి.

"విద్యావిజ్ఞాన సంస్కృతులను ఆదర్శంగా వినియోగించడం జరిగింది. మానవత్వాన్ని రక్షించడంద్వారా విద్యా విజ్ఞానాలను మానవజాతి క్షేమానికి వినియోగించేటట్లు చేయవచ్చు. విద్యా వైజ్ఞానిక సాంస్కృతికసంఘ కర్తవ్యం ఇదే.

"పూర్వకాలపు సమస్యలు పరిష్కరించుకొనగలిగిన శక్తి మనకుఉన్నది. శాస్త్రీయ పరిశోధన ఫలితాలను సక్రమంగా వినియోగించి మానవజాతికి మహాసౌఖ్యం అభ్యుదయం చేకూర్చగలిగిన వైజ్ఞానిక సాంస్కృతిక యుగంలో మనంఉన్నాము. మనదృక్పథంలో కూడా మార్పురావాలి. ప్రజలుతమ కష్టాలువిస్మరించి, ఇతరులపట్ల సహనసామరస్యాలు ప్రదర్శించనంతి కాలం ఇప్పటి కష్టాలు నివారణకావు."

డాక్టర్ బోడెట్ ప్రసంగం

విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంఘానికి ఇండియా చేస్తున్న తోడ్పాటును డాక్టర్ బోడెట్ ప్రశంసించారు.

మాస్కోలోని భారతరాయబారి డాక్టర్ ఎస్. రాధాకృష్ణ సూచనపై 1951 లో ఇండియాలో వివిధ జైళ్లలకు చెందిన మేధావులు, తత్వశాస్త్రవేత్తల సమావేశం న్యూఢిల్లీలో జరుగుతుందని ఆయన ప్రకటించారు.

ఆయన ఇలాచెప్పారు:—

"యుద్ధం సంభవించకుండా చేయడానికి యుద్ధం మార్గంకాదనే విశ్వాసంతో యీ సంస్థ స్థాపించడమైనది. ప్రపంచంలోనిసైతిక శక్తులన్నీ కలిసి శాంతియుతంగా కృషిచేస్తేనే ప్రపంచశాంతి లభిస్తుంది. ఈ సంస్థప్రత్యేకంగా ఏ నాగరికతకు, సంస్కృతికి చెందినది కాదు. విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని, ఐకమత్యాన్ని బోధించి, పరస్పర సహకార సామరస్యాలు పెంపొందింప చేయడమే ఈ సంస్థలక్ష్యం.

"1952 లో ప్రపంచంలో అంతటా ప్రాథమిక విద్యాకేంద్రాలు స్థాపించడానికి ఈ సంస్థ ఒక ప్రణాళిక తయారుచేసింది. ఈ కార్య క్రమాలన్నిటికి తగిన ఫలితాలు ఉండక పోవు."

మౌలానా అజాద్ ఉద్బోధ

నేటి సమావేశానికి అధ్యక్షత వహించిన భారత ప్రభుత్వ విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ "ప్రపంచశాంతి స్థాపనకై ఐక్యరాజ్యసమితిని భారతదేశం సంపూర్ణంగా బలపరుస్తుం" దని పునరుద్ఘాటించారు.

మౌలానాఆజాద్ ఇంకాఇలా చెప్పారు:- "అంతర్జాతీయ శాంతి సమైక్యాల సాధనకు స్థాపన జరిగిన ప్రత్యేక సంస్థలలో విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంఘం ఒకటికాని, ఈ అంతర్జాతీయ సంస్థలు ప్రపంచ ప్రజలలో ఆశావిశ్వాసాలు తిరిగి రేకెత్తించటానికి తగిన ఏ కార్యాన్నీ సాధించలేక పోయినవి.

"విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంఘం కృషి ద్వారానే ఈ కల్లోల ప్రపంచంలో మనకైనా మార్గం లభించవచ్చు. అన్ని సంఘర్షణలకు మానవుని మస్తిష్కంలోనే బీజాలు ఉన్నవని ఈ సంస్థ గుర్తించింది. అందువల్ల మానవుల హృదయాలలోనే ప్రపంచశాంతికి సుస్థిరమైన పునాదులు నిర్మించాలి.

"ఇతిహాసం, భూగోళశాస్త్రం బోధించే విధానం మార్చు చేయాలి. ఈ తరానికి చెందినవారు జాతీయవాద శృంఖలాలలో పెరిగారు. వీరిద్వారా ప్రపంచ ఐక్యతత్వాన్ని, ప్రపంచ పౌరసత్వాలను సాధించడం దుస్తరం. వీరు జాతివర్గ దేశ భేదాలకు అతీతులు కాలేరు.

"ఇతిహాసంలో ప్రాక్పశ్చిమాలకు అనాదిగా యుద్ధాలు జరుగుతున్నట్లు వర్ణింపబడి ఉన్నది. ఇట్టి కల్పనలను, దురభిప్రాయాలను తొలగించి, మానవులందరు ఒకటేనని, అనాదిగా మానవజాతి సమైక్యానికై కృషి జరుగుతున్నదనీ తెలుసుకునే విధంగా ఇతిహాసం బోధించాలి. అదేవిధంగా మానవకల్పితమైన ఎల్లలు లేకుండా ప్రపంచమంతా ఒకటే అని బోధించే నిమిత్తం భూగోళశాస్త్రంకూడా తయారుచేయాలి.

"రాజుల నిరంకుశత్వాలనుండి రక్షించుకొనడానికి కనిపెట్టబడిన జాతీయవాదం ఈనాడు అభ్యుదయనిరోధకంగా పరిణమించింది.

వచ్చే ఎన్నికలలో భారత మహిళా సభ పోటీ

అభ్యర్థినుల ఎన్నికపై కామేశ్వరమ్మగారి విజ్ఞప్తి

పూనా, మార్చి 25: అఖిలభారత మహిళా సభ ప్రధాన కార్యదర్శిని యగు శ్రీమతి కామేశ్వరమ్మ కుప్పస్వామిగారు దేశములోని రాజకీయపక్షముల కన్నింటికి తెలియజేసినదే ఒక విజ్ఞాపనను రాబోవు ఎన్నికల సందర్భములో ప్రకటించ దలంచియున్నదని నేడిచట నిట్లు డించిరి. దేశములోని శాసనసభలయందు నూటికి యిద్దరుకంటె స్త్రీ సభ్యులు ప్రస్తుతము లేరు. రాబోయే కొత్త శాసన సభలయందు కనీసము నూటికి 10 యైనను స్త్రీ సభ్యులు ఉండేటట్లుగా చూడవలెను. దేశములోని వోటర్లలో రమారమి సగంమంది స్త్రీలు. స్త్రీలు తమవోటింగు హక్కును సమర్థంగా వినియోగించునట్లు ప్రబోధించుటకై ఒక కమిటీని యీ అ. భా. మహిళాసభ ఏర్పాటుచేసినదని ఆమె చెప్పెను.

కేరళ మంత్రివర్గం

కొచ్చిన్, తిరుచూరు శాసనసభ్యుల అధిక్షేపణ

ఎర్నాకులం, మార్చి 24: తిరువాన్కూరు కొచ్చిను సంయుక్త సంస్థానము తాలూకు కొత్త మంత్రివర్గములో ఉండవలసిన వారిని ముఖ్యమంత్రి యల్. సి. కేశవనుగారు ఎన్నుకొనిరి. వీరు యీ కొత్త మంత్రులను నియమించుకొనుటలో అవలంబించుచున్న పద్ధతి అక్రమంగా ఉన్నదని అధిక్షేపించుచు యీ కొత్త మంత్రివర్గములో స్థానమును స్వీకరించకుండా బహిష్కరించవలెనని సంస్థానఅసెంబ్లిసభలో తిరుచూరుజిల్లానుండియు కొచ్చిను జిల్లానుండియు ప్రతినిధులుగా నున్న కాంగ్రెసువాదులను సభ్యులు నేడు సభచేసి తీర్మానించిరి. కొచ్చినుజిల్లా కాంగ్రెసు కమిటి ప్రెసిడెంటయిన కే. సి. మాధవన్నాయరుగారు సభాధ్యక్షతత వహించిరి. 50 మందికి పైగా సభకు హాజరైరి. కాంగ్రెసువర్గము నందు ఐకమత్యమును ఏ విధంగా చేకూర్చవలెననే విషయమై చర్చించిరి.

సి. కేశవన్‌గారు కాంగ్రెసు పక్షనాయకుడుగా తిరిగి ఎన్నుకోబడుటవల్ల ఏర్పడిన పరిస్థితిని సభలో చర్చించిరి. అసెంబ్లీసభకు సంబంధించిన ఏ కమిటీలయందును సభ్యత్వమునుకూడా కొచ్చిను ప్రతినిధులైన శాసన సభ్యులను కాంగ్రెసువాదులు స్వీకరింపరాదని యీ వారం ఆరంభములో కాంగ్రెసువాదులను శాసనసభ్యులు తీర్మానించియుండిరి. ఇచటి కాంగ్రెసువాదులలో అయికమత్యమును సమకూర్చు విషయములో చేయవలసిన ప్రయత్నములగూర్చి ప్రస్తుతము ఏ విధమైన నిర్ణయము చేయరాదనియు, యీ సంస్థానమునకు కాంగ్రెసు ప్రెసిడెంటయిన టాండనుగారు రానున్నారు, గనుక ఆగవలసినదిగా కాంగ్రెసు కార్యదర్శియగు కళవెంకట్రావుగారు సలహాయిచ్చిరి. గనుక, ఆ ప్రకారముగా అంతవరకు ఆ ప్రయత్నములను నిలిపియుంచుటకు తీర్మానించిరి.

సౌరాష్ట్ర హైకోర్టు

న్యూఢిల్లీ మార్చి 25: న్యా. మోహర్లాల్ చునిలాల్‌గారు సౌరాష్ట్ర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగ నియమింపబడినారు.

ఆర్జెంటినాలో ఆటం యంత్రాగార స్థాపన

—(o)— అధ్యక్షుడు పెరాన్ ప్రకటన

బ్యూనోస్‌ఏర్స్, మార్చి 24: ఆర్జెంటినాలో హ్యూమల్ దీవిమీద అణుశక్తి యంత్రాగారం ఒకటి నెలకొల్పబడిందనీ, ఆటంబాంబు హైడ్రోజన్ బాంబులలోవలె గాకుండా అణుశక్తిని పరిమితమైన మోతాదులలో నిర్విరామంగా ఉత్పాదన చేసుకోడానికి ఉపాయాలు తాము కనిపెట్టామనీ, ఆర్జెంటినా అధ్యక్షుడు పెరాన్ వెల్లడించాడు.

హైడ్రోజన్ బాంబు చెయ్యటం ఎలాగో ఆ సూత్రం తమకు చాలాకాలం క్రితమే తెలుసుననీ, ఈ ప్రక్రియను తాము నిరపాయంగా లేబరేటరీలో నడిపి అదుపు ఆజ్ఞల్లో వర్తించేటట్లు చేసుకోగలిగామనీ, ఆర్జెంటినా శాస్త్రవేత్త ప్రొ॥ హెబ్బర్ చెప్పారు.

రష్యా ప్రవేశం?

(1-వ పేజీ తరువాయి)

పరిశీలించిన తర్వాతి, సమితి ఉద్యోగి అయిన ఆ సూచనతోపాటు, పొదిగిన బెదిరింపును గూడా గమనించి, ఇందువల్ల కల్గే ఫలితం ఏమీ వుండదన్న భావానికి వచ్చారు.

ఇంతకాలం సమితి కొరియా మటుక్కేయుద్ధాన్ని నియమిస్తూ, సహనభావంతో వుంటూ వుంది. కాని అది ఆ సహభావాన్ని వదిలి పైన్యాలను పైనా తీరాల్లోకి అంతరంగిక స్థావరాలనిమాదకు నడిపించవలసిందిగా నిర్ణయిస్తే కమ్యూనిస్టుపైనాపై పైనికంగా అణగారి పోతుంది. శత్రువు ఈ మహా రహస్యాన్ని ఈ పాటికి గుర్తించే వుండివచ్చు అని మెకార్థర్ తన హెచ్చరికలో ఉటంకించి వున్నారు.

మెకార్థర్ సూచనమాట ఎట్లావున్నా ఈ బెదిరింపు మాటలనుచూచే, పైనా సమితి సౌహార్ద సంఘాన్ని ఖాతరుచేయనట్లే మెకార్థర్ నుగూడా ఖాతరు చేయకపోవచ్చునని ఒకవేళ వారు సాహసాయానికి దిగదలచుకొన్నా ఆ సాహసకాలాన్ని ఈఒక్కవాక్యం భగ్నం చేస్తున్నదని వీరు పేర్కొంటున్నారు.

ఇది ఇట్లాఉండగా, ఢిల్లీనుంచి వచ్చిన వార్తలనుబట్టి చూచినా, ఇండియా కొరియాలో శాంతిస్థాపనవిషయమై యీ మధ్యతిరిగి చేసిన ప్రయత్నాలను గూడా పైనా గణించకపూరుకొన్నదని తెలుస్తున్నది.

అదీగాక మెకార్థర్ ఈ ప్రకటనచేసే ముందు అమెరికా ప్రభుత్వంతో సంప్రదించలేదని, అట్లాసంప్రతించి వుంటే, ఆ ప్రకటనను చేయనిచ్చివుండేవారము కామనిఅమెరికా ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించింది.

కొరియాయుద్ధాన్ని విస్తృతంచేయాలనే ఉద్దేశ్యం అమెరికాకు ఎంతమాత్రము లేదని సమితిలో అమెరికాప్రతినిధివర్గం వ్యాఖ్యాత పత్రికావిలేఖరులతో మాట్లాడుచు విశదం చేశారు.

అదీకాక జనరల్ మెకార్థర్ తన ప్రకటనలో కొరియాకు సంబంధించిన పైనిక, రాజకీయ విషయాలకు అంతంరచఎంచారు. ఆ ఎంచడంలో కొరియా సమస్యను దానికి అదిగానే చూడాలిగాని, ఫార్మోజా ప్రభృతి విషయాలను, దీనితో ముడిపెట్టేందుకు వీలులేదన్నారు. అయితే అమెరికా సమితి రాజకీయసంఘంలో, ఈ అన్నింటిని ముడిపెట్టిన ఒక తీర్మానాన్ని అంగీకరించింది. అందువల్ల ఇప్పుడు ఈ ప్రకటన మూలంగా ఈ విషయమై కొన్ని అపార్థాలు బయలుదేరగల సావకాశంవుంది. కాని అభిజ్ఞవర్గాలవారు మాత్రం అమెరికా సమితి రాజకీయ సంఘం తీర్మానాన్ని తూర్పారపట్టదలచుకోలేదని, దానిలో ఇమిడివున్న సూత్రాలను దాటిపోదలచుకోలేదని పేర్కొంటున్నారు.

సమితి సౌహార్ద సంఘం ఇంతవరకు పైనాతో మంతనాలకు దిగలేకపోయింది. అయితే, ఎవరైనాసరే అందుకు దారితీయగల్గితే, ఉదాహరణకు జనరల్ మెకార్థర్ అంతకన్నా సంతోషించదగిన విషయం మరొకటి లేదని సమితి అధ్యక్షులు నస్రుల్లా ఎంతెజాం అన్నారు.

శ్రీ బి. ఎన్. రావును విలేఖరులు సమితిలోని ఆసియా రాజ్యాలను సమావేశ పరుచుటనుగూర్చి ప్రశ్నించారు. అట్టి ప్రయత్నానికి తానుఇంకా దిగలేదని, అయినా కొరియా విషయమై కొత్త ప్రతిపాదనలు చేయవలసిందిగా తనకు ఇండియానుండి ఎట్టి ఆదేశాలు లేవని శ్రీ రావు సమాధానం ఇచ్చారు. ఇండియా కొరియాలో శాంతి విషయమై పైనాకు ఈమధ్య తెలిపినసంగతి నిజమేనా? అని అడుగగా, ఇండియా అట్టి ప్రయత్నంచేస్తే చేసి వుండవచ్చునుగాని, తనకు దానిని గూర్చిన వివరాలేమీ తెలియవని ఆయన అన్నారు. ఇప్పటికి పైనావారి మనస్సు ఏమిటో తెలుసుకోవడానికి చాలా ప్రయత్నాలు జరిగాయి. ఆప్రయత్నాల ఫలితం ఏమిటో తేలితేగాని, ఇండియా ఈవిషయంలో కలుగజేసుకోదు అని శ్రీరావు స్పష్టంచేశారు.

కొరియాసమితిసేవలు 38 వ అక్షాంశాన్ని అధిగమించియాలుసనిది తిరిగి సమీపించినట్లయితే రష్యా ఈయుద్ధంలో స్వయంగా చేయి చేసుకుంటుందని, వాషింగ్టన్‌లోవున్న సోవియట్ వర్గాలవారు చెబుతున్నట్లుఇచ్చిట పత్రికలుకొన్ని రూఢిపరిచినవార్తలను ప్రకటించాయి.

హైదరాబాద్ సంస్థాన ప్రస్తుత జనాభా మొత్తం ఒకకోటి 86 లక్షలు

1941 నాటికంటే నూటికి 14 వంతుల పెరుగుదల: నగరజనాభాలో నూటికి 47 వంతులు వృద్ధి

హైదరాబాదు, మార్చి 24: నేటిదినం అధికారికత్వా ప్రకటింపబడిన 1951 జనగణన లెక్కల ప్రకారం హైదరాబాదు సంస్థానం మొత్తం జనసంఖ్య 1,86,65,253 అనీ తెలుస్తున్నది. ఇందులో మగవారు 94,87,744 మంది; ఆడవారు 91,77,509 మంది. అంటే, 1941 నాటి జనాభాకన్న నేటి జనాభాలో నూటికి 14.24 చొప్పున పెంపుదల కనబడుతున్న దన్నమాట. ఇప్పటి జనాభా సాంద్రత చదరపు మైలుకు సుమారు 226 మంది. 1941 నాడు ఈసాంద్రత 198 మాత్రమే.

హైదరాబాదు నగరం జనసంఖ్య 10,840 74. విలేవారిగా చెప్పవలసివస్తే: హైదరాబాదు మునిసిపాలిటీ ప్రాంతం 802464; హైదరాబాదు కంటోన్మెంటు 57,483; సికిందరాబాదు మునిసిపాలిటీ ప్రాంతం 1,61 405; సికిందరాబాదు కంటోన్మెంటు 63, 722. హైదరాబాదు నగర జనసంఖ్యలో 1941 నాటికన్నా నూటికి 47 వంతుల పెంపుదల కనబడుతున్నది. 1941 నాటి జనసంఖ్య 7,89,159 మాత్రమే.

జనాభాలో ఇలాంటి పెంపుదల సంస్థానమందంతటా సర్వత్రా సర్వసాధారణంగా కనిపిస్తున్నది. అయితే, తెలంగాణా జిల్లాలో మాత్రం మరాట్వాడా కర్ణాటక జిల్లాలలో కన్నా ఎక్కువగా కనిపిస్తున్నది. తెలంగాణాలో నూటికి సుమారు 17 వంతుల పెంపుదల కనిపిస్తున్నది; మరాట్వాడా కర్ణాటకాల్లో మాత్రమే ఈపెంపుదల నూటికి 11 వంతులే. సంస్థానం ఆగ్నేయభాగంలోనూ, మధ్యప్రాచ్యంలోనూ చాలా ఎక్కువ పెంపుదల కనబడుతున్నది. సంస్థానంలో కల్లా చాలా ఎక్కువజనసంఖ్యగల జిల్లాలు మూడు అని సంఖ్యాను క్రమణిక ప్రకారం ఇవి: కరీం నగర్, వరంగల్లు, నల్గొండ, ఒక్కొక్క దాంట్లోనూ 15లక్షలకు పైబడి జనాభా కనిపిస్తున్నది.

మగవారి సంఖ్యకూ ఆడవారి సంఖ్యకూ మధ్యగల తేడాలో కూడా మార్పు కనబడుతున్నది. 1921 లో ప్రతి వెయ్యిమంది మగవారికి 966 మంది చొప్పున ఆడవారుండేవారు. 1931 లోనూ 1941 లోనూ ప్రతి వెయ్యింటికి 988 మంది ఉండేవారు. ఇప్పటి లెక్కల ప్రకారం ప్రతి వెయ్యి మంది మగవారికి 967 మంది ఆడవారున్నారు. నిజామాబాదులోని విశేష మేమిటంటే- అక్కడ మగవారికన్నా ఆడవారు ఎక్కువఉన్నారు. ప్రతి వెయ్యి మంది మగవారికి ఆ జిల్లాలో వెయ్యిన్నీ పధ్నాలుగు మంది ఆడవారు కనిపిస్తున్నారు.

సంస్థానం మొత్తం మీద పాకిస్తాన్ నుంచి వచ్చినవారు 4085 మంది మాత్రమే కనబడుతున్నారు. వారిలోను నూటికి 66 మందికి పైగా హైదరాబాదు సికిందరాబాదు మునిసిపల్ ప్రాంతాల్లో నివసిస్తూ వున్నారు. నూటికి 22 మందికి పైగా బొరంగాబాదు, నాందేడు, పర్భాని జిల్లాల్లో ఉన్నారు. మిగిలిన 11మందినీ తక్కిన సంస్థాన మంతటా పంచడమైంది.

కొందికికులుగా వచ్చినవారిలో ఒక విశేషం కనిపిస్తున్నది. వారి సంఖ్యను ఆడ, మగ జాతులకింద విడదీస్తే చాలా తేడా కనిపిస్తున్నది. ప్రతి వెయ్యిమంది మగవారికి 682 మంది మాత్రమే ఆడవారున్నారు.

వరంగల్లు ఇప్పటి జనసంఖ్య 180080. ఇదే వరంగల్లులో 1941 నాటికి 92808 నాటికీ నేటికీ తేడా నూటికి సుమారు 40 వంతులన్న మాట.

1941 నాటి అంకెలకన్నా ఇప్పటి అంకెలు బాగా పెరిగిపోయిన ముఖ్యపట్టణాలు వరుసక్రమంగా ఇవి:— గుల్బర్గా: 77,191 నూటికి 44.14; బొరంగాబాదు మునిసిపాలిటీ కంటోన్మెంట్లు: 66,725 నూటికి 31.3; నాందేడు: 65,018 నూటికి 77.21; జాల్నా: 58,423 నూటికి 53.36; నిజామాబాదు: 55, 202 నూటికి 68.6; రాయచూరు: 53,858 నూటికి 54.

ఇండోనీషియా కొత్త మంత్రివర్గం

జాతీయ పక్షనాయకునికి అధ్యక్షుని ఆహ్వానం

జకార్తా, మార్చి 25:

ఇండోనీషియా పార్లమెంటు అధ్యక్షుడైన డా॥ సార్తోనోగారిని ప్రధానమంత్రిగా ఉండి కొత్త మంత్రివర్గమును ఏర్పాటు చేయవలసినదిగా కోరెనని ఇండోనీషియా ప్రెసిడెంటయిన సోకర్నోగారు నేడు వెల్లడించిరి. ఈమంత్రివర్గం వివిధపక్షాలవారు చేరిన సంకీర్ణ మంత్రివర్గంగా ఉండును.

గత మంగళవారంనాడు కొన్ని దేశీయ సమస్యల విషయములో వివాదంవచ్చి గత మంగళవారంనాడు మంత్రివర్గం రాజీనామానిచ్చెను. అటుపిమ్మట 4 దినములు సంప్రతింపులు జరిపినపిమ్మట ప్రెసిడెంటు సోకర్నో యీ ప్రకటన చేసెను.

డా॥ సార్తోనోగారు తమకు కొంతవ్యవధి యిస్తేనేగాని కొత్తమంత్రివర్గమును ఏర్పాటు చేసే విషయం జవాబు చెప్పజాల మన్నారు. ఇండోనీషియాలో ముస్లింపార్టీ నేషనలిస్టు పార్టీ అనే వి రెండు పెద్ద పార్టీలు. ఈరెండుపార్టీల ప్రతినిధులలో కూడివచ్చే కొత్తమంత్రివర్గంగా ఉండగలదు. ఈ కొత్త మంత్రివర్గంలో సార్తోనోగారుమాత్రం చేరరని తెలియుచున్నది.

ఇండోనీషియన్ ఏకైక కేంద్ర ప్రభుత్వం గత నవంబరులో ప్రతిష్ఠింపబడెను. అంతకు పూర్వమే డా॥ సార్తోనోగారు ఇండోనీషియా ఫెడరలు పార్లమెంటుకు అధ్యక్షులుగ నుండిరి. ఇండోనీషియా నేషనలిస్టు పార్టీకి మొట్ట మొదటి నాయకులలో సార్తోనోగారొకరు.

చాటు వ్యాపారం

తిరుచి, మార్చి 25: జాఫ్నాకు తనతో చాటుగా కొంతి బంగారం, మూడు వజ్రాలు కొన్ని రవ్వలు పట్టుకుపోతున్న ఒక ప్రయాణీకుణ్ణి పోలీసులు ఈవేళ పట్టుకున్నారు.

నోటీసు

గుంటూరు డిస్ట్రిక్టు జడ్జి కోర్టులో
O. S. 7/50

వాది: మేడూరి బసవపున్నయ్య
V S

ప్రతివాదులు: అఖిలభారత కాంగ్రెస్ కమిటివారు, వారి తరపున జనరల్ సెక్రెటరీ కళా వెంకట్రావుగారు వగైరాలు.

ఇందుమూలకముగా గుంటూరు డిస్ట్రిక్టు ఎఫెక్టివు మెంబర్లందరికి తెలియపర్చడమేమనగా

ఈ దావాలో వాది గుంటూరుజిల్లా ఎఫెక్టివు మెంబర్లందరితరపున వారికి జెలిగేట్ల ఎలెక్షన్‌లో పాల్గొనుటకు హక్కు వున్నట్లు డిక్లేరు చేయవలసిందిగానూ, గుంటూరు జిల్లాలో కొత్త పంచాయితీ ఎలెక్షన్లు జరుగునట్లు ఇంజంక్షన్ ఇవ్వవలసిందిగాను, ఎఫెక్టు మెంబర్లలోటి క్రొత్తగా ఎన్నుకొనబడే పంచాయితీదార్లతోటి జెలిగేటు ఎన్నికలు జరుగవలసిందని, అందుకు చిహ్నముగా జెలిగేట్ల ఎలెక్షను జరుపకుండా యింజక్షను యివ్వమని దావా చేసి, గుంటూరుజిల్లా అందరు ఎఫెక్టివు మెంబర్లతరపున తనకు ఈ దావా వేయుటకు పర్మిషన్ యివ్వమని కోరుచూ సి. పి. సి. ఆర్టికల్ 1 రూలు ప్రకారం పిటీషను దాఖలుచేయగా దావాయున్న పిటీషనున్నూ విచారణ 31—3—51కి వాయిదా అని తెలియపర్చడమైనది.

కల్లూరి వెంకట్రావు, బి.ఏ.,బి.ఎల్.
వాదితరపు ప్లీడరు.

నోటీసు

గుంటూరు P. స్మాల్‌కాజు కోర్టులో
S. C. 1040/50.

వాది:-నాగళ్ల రామయ్య.
ప్రతివాది:-వల్లభనేని వీరరాఘవయ్య.

వాదితరపున తెలియజేయునదేమనగా

యీ నెంబరు వాది, ప్రతివాదిమీద ప్రోనోటునుబట్టి రు. 375-11-0 లక్షదావా వేయగా ప్రతివాదికి ప్రెస్ నోటీసు నిమిత్తం ది 28-3-51 తేదీకి వాయిదా వేసినారు. ఆక్షేపణలున్నచో వాయిదారోజుకు పైకోర్టుకు హాజరై ఆక్షేపణల మనవి చేసుకోవలెను. లేనిచో ప్రతివాదిపరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలుసుకొనేది.

G. V. దత్తాత్రేయ శర్మగారు,
వ

అడ్రెసు మార్పు

డాక్టర్ జి. వి. వి. ఆంజనేయులుగారి దంతవైద్యశాల, మద్రాసు, మైలాపూరులోని 17, రాయపేట హైరోడ్డు, 2-వ అంతస్తుకు మార్చబడినది.

క్రిక్కిరిసిన 4-వ వారము

సంసారం

జనతా టాకీస్‌లో (పల్లవరం)

ప్రతిదినం 2 ఆటలు సా. 6 గం. రా. 10 గం. శుక్ర, శని, ఆదివారములు మ. 2 గం. లకు మాటినీ.

కావలెను

మునిసిపల్ హెల్తుఆఫీసు, హోస్పేట.

దిగువ ఖాయపు ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతకలిగిన ఒక మంత్రసాని: స్కేలు రు 35-2-55-1-60 లున్ను రు 5/-లు స్పెషల్ అలవెన్సున్ను, మామూలు డియర్ నెస అలవెన్సున్ను యివ్వబడును.

అర్హతకలిగిన హెల్తు విజిటరు-రు 60-2-100 స్కేలుమీద రు 60/-లు జీతమున్ను మామూలు డియర్ నెస్ అలవెన్సున్ను, పై రెండు ఉద్యోగములకు జి. ఓ. ప్రకారము అర్హతలు కలిగియుండవలెను. కెనరీసు తెలిసిన అభ్యర్థులకు ప్రాముఖ్య మివ్వబడును.

ఏ. జి. మూర్తి,
మునిసిపల్ హెల్తు ఆఫీసరు, హోస్పేట.

నోటిఫికేషన్

పోలిటెక్నిక్ మరియు ప్రైవేటు అభ్యర్థులకు ఎలెక్ట్రికల్ వైరింగ్ కాంపిటెన్సీ పరీక్ష మద్రాసు, సెంట్రల్ పోలిటెక్నిక్‌లో 1951 ఏప్రిల్ 27, 28 తేదీలు జరుగును. దరఖాస్తుఫారములు, పోలిటెక్నిక్ ప్రిన్సిపాల్ గారినుండి పొందవచ్చును. నిర్ణీతమైన రుసుముతో దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 15-4-1951.

ఆలోచించండి † దేవుడు అంటున్నాడు (1 యోహాను 2 : 15) లోకము నైనను లోకములోనున్నవాటినైనను ప్రేమింపకుడు. ఎవడైనను లోకమును ప్రేమించినయెడల తండ్రియైన దేవునిప్రేమ వానిలో నుండదు, లోకము దేవునికి విరోధి, మనుష్యునికి విరోధి.

The Roses, Kotagiri, Nilgiris.



గాస్ లాంతర్లు

శ్రేష్ఠమైనరకము యు. ఎస్. ఏ. లో తయారైనవి.

ధరలు బాగా తగ్గింపబడినవి.

మేము యిటీవల 400 కాండిల్ పవరు గాస్ లాంతర్లు 10 సంలు గ్యారంటీ కలవి శ్రేష్ఠమైనరకము తెప్పించియున్నాము. దీనికి కిరసనాయిలు వాడవచ్చును. మంచి ప్రకాశవంతమైన వెలుతురునిచ్చును. ఖరీదు రు 36/- పోస్టేజి ప్యాకింగు రు 6/-లు.

నోటు:—2 వారాల తర్వాత ఖరీదు రు 65 లకు పెరుగుతుంది.

STANDARD WATCH Co.,
Post Box 288, Calcutta 1.

విజయసింధూరము (రజిష్టరు)
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు. 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు-ఏలూరు

AT LESS THAN HALF PRICE
ONLY FOR 3 WEEKS.
GTD. 10 YEARS.
POCKET WATCH
16" SIZE-NON-JEWEL RS. 12/-
18" SUPERIOR RS. 15/-
PARKER STYLE MODEL RS. 6/-
" SUPERIOR RS. 9/-
POSTAGE FREE ON ORDER FOR TWO.
NO. 101 Size 7 3/4"
5 JEWELS CHROME - 25/- 30/-
" " ROLLED GOLD - 28/- 36/-
15 " CHROME - 35/- 40/-
" " ROLLED GOLD - 36/- 45/-
" SUPERIOR 38/- 48/-
NO. 108. SIZE-8 3/4"
5 JEWEL NICKEL CASE 34/- 16/-
" SUPERIOR - 38/- 18/-
REDIUM SUPERIOR 44/- 21/-
15 JEWELS CHROME - 28/- 35/-
" " SUPERIOR - 35/- 40/-
SOLAR WATCH CO.
POST BOX NO. 6780 CALCUTTA 7

రాష్ట్రవార్తలు

కనిగిరి

బి. యం. మిడిల్ స్కూల్ 46 వ వార్షికోత్సవము యీ 20 వ తేదీ సాయంత్రము స్కూలు ఆవరణలో జరిగెను. జిల్లాకోర్టు మునసబు శ్రీ ఒ. వి. బాలస్వామిగారు సభకు అధ్యక్షతవహించిరి. మేనేజరు శ్రీ యం. బ్లాంచెర్డు సభలో ఉపన్యసించిరి. ఆటలలోను, పాటలలోను గెలుపొందినవారికి శ్రీమతి యం. బ్లాంచెర్డుగారు బహుమతులను పంచి ఇచ్చిరి. "బొబ్బిలి నాటకము" ప్రదర్శింపబడెను.

కర్నూలు

ఈ పట్టణ జవులివ్యాపారస్థులు వార్షిక సమావేశం యిటీవల శ్రీ పాలిచేర కేశుగోపాలస్వామి అధ్యక్షతను జరిగినది. రాబోవు సంవత్సరమునకు శ్రీ సి. తిమ్మారెడ్డిగారిని అధ్యక్షులుగను, శ్రీ నూకల గురప్పశెట్టిని కార్యదర్శిగను, పతంగి వెంకటరమణారావుగారిని సహాయకార్యదర్శిగను, శ్రీ పామిమ్మల్, మల్ ధనరూపజీగారిని కోశాధికారిగను ఏకగ్రీవముగా యెన్నుకొనిరి.

తెనాలి

ఈ పట్టణం బట్టలపాపుయజమానుల సంఘ సభ్యుడు శ్రీదర్శి లక్ష్మీనారాయణ యీ 22 న స్వర్గస్థులైరి. సదరు సంఘమువారు సానుభూతిసభజరిపి వారిఆత్మకు శాంతికలుగుగాకయని ప్రార్థించిరి.

గద్వాల

స్థానిక చేనేతపరిశ్రమికులు ఈ 22 న సమావేశమై ఒక సంఘమును స్థాపించుకొనిరి. పి. బి. నాయుడు, గొట్టిముక్కల కృష్ణమూర్తి, పి. వెంకప్పగార్లు సంఘస్థాపనావశ్యకతను గూర్చి ఉపన్యసించిరి.

బొమ్మసముద్రం

స్థానికబోర్డు ఉన్నతిపాఠశాల ఆంధ్రసారస్వతసంఘ ప్రథమవార్షికోత్సవము ఈ 22 వ తేదీన శ్రీ కె. యం. రెడ్డిగారి అధ్యక్షతన జరిగెను. తిరుపతిదేవస్థానం ఉన్నతపాఠశాల తెలుగుపండితులు విద్వాన్ సజాశివరెడ్డిగారు "ప్రాచీన-అధునాతన" ఆంధ్రసారస్వతమును గూర్చి ఉపన్యసించిరి. తరువాత నాటక, సంగీతప్రదర్శనములు జరిగెను. బాలురకు బహుమతులు సంగబడిన అనంతరము పాఠశాల తెలుగుపండితులు విద్వాన్ కృష్ణనురాజుగారి అభివందనములతో సభముగిసెను.

బందరు

స్థానిక జాతీయ సేవాసంఘమువారి అధ్వర్యమున యీ 21 సాయంకాలము పురమందిరములో బహిరంగసభ శ్రీ పి. లక్ష్మీపతి శాస్త్రిగారి అధ్యక్షతను జరిగెను. చిట్టాబాల కృష్ణశాస్త్రి ప్రభృతులు ఉపన్యసించిరి.

డాక్టరు రామలింగారెడ్డి రాయప్రోలు సీతా రామాంజనేయ శాస్త్రిగార్ల అకాల మరణమునకు చింతిల్లుచూ వారి కుటుంబములకు సానుభూతి తెలిపిరి. ఆంధ్ర నాయకులందరు కృషిసల్పి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షునిగా, పోటీలేకయే అర్హతగల వారిని ఎన్నుకొని సత్వర ఆంధ్రరాష్ట్ర స్థాపనకు చేయూతనివ్వవలెనని కోరిరి. బందరు గుంటకల్లు మధ్య ఏప్రిల్ 1 నుండి ఎక్స్‌ప్రెస్ రైలు వేయవలసినదనిన్నీ, బందరు, బెజవాడ రైలు లైనును బ్రాడుగేజిగా మార్చుటకు ప్రయారిటీ నివ్వవలెనని ప్రభుత్వమును సభవారిని కోరిరి. బందరులో వందలాది సంవత్సరములుగా ఉన్న జిల్లాకోర్టు మున్నగు ఆఫీసులు తమకు కావలెనని బెజవాడ న్యాయవాదుల తీర్మానమును గర్హించుచూ ప్రభుత్వము వేరే విధమైన మార్పులు చేయరాదని కోరిరి. బందరు రేవును పెద్ద రేవుగ నభివృద్ధి చేయవలెనని ప్రభుత్వమును అర్థించిరి.

కామవరపుకోట

పాతూరు గ్రామములోని నేతాజీ వయోజన విద్యా కేంద్రమును ప్రభుత్వ ఆంధ్ర గ్రామ సేవ విద్యాలయ ప్రధానోపాధ్యాయుడు తల్లా ప్రగడ ప్రకాశ రాయుడుగారు ఈ 21 న దర్శించిరి. తమ్మిశెట్టి వీరన్నగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. ప్రకాశరాయుడుగారు వయోజన విద్యను గూర్చి ఉపన్యసించిరి, ప్రతి శేషయ్యగారి వందనములతో సభ ముగిసెను.

ఒంగోలు

ఇటీవల 2-వ వార్డు మునిసిపల్ ఉపఎన్నికలో గెలుపొందిన మంచెళ్ల వంకటేశ్వర్లుగారిని వారి మిత్రులు గడియారం రామలింగయ్య పంతులుగారి అధ్యక్షతను సమావేశమై సన్మానించిరి. వంకటేశ్వర్లు గారు తమ గెలుపుకు సాయపడిన వారికి కృతజ్ఞతను వెల్లడించిరి.

విశాఖపట్టణం

ఇటీవల శివప్రసాద్ నాట్యకళా సమితి, ఆంధ్ర లలితకళా సరస్వతీ పీఠములవారు వంకా తాతయ్యలుగారిని సన్మానించుటకు మారెపల్లి రామచంద్ర శాస్త్రిగారి అధ్యక్షతను సభ జరిపిరి. కర్రి అచ్యుతరామారావుగారు సభికుల నాహ్వానించిరి. రామచంద్ర కవి, జామిశెట్టి అప్పలస్వామి, నీలిఅప్పల నరసయ్య, నార్నిండి రామారావు, సామెజి అప్పారావు, రజాక్ వస్తాదుగార్లు తాతయ్యలుగారిని గూర్చి ఉపన్యసించిరి. సభివారు తాతయ్యలుగారికి 'వ్యాయామకళా సింహ' అను బిరుదమును, అశోకచక్రముద్రితమైన పతకమును బహూకరించిరి. పతకమును తయారుచేసిన అలమండ వీరాచార్యులుగారిని సన్మానించిరి.

సంతాపణ

ఈ 24 వ తేదీ 'ఆంధ్రపత్రిక'లో తిరుపతి పురపాలక సంఘసభ్యులు పన్నుల సందర్భములో తమ వైర్యనగారి చర్యలను నిరసించినట్లు పొరపాటున ప్రకటించితిమి. వారు నిరసించినవి కమిషనర్ గారి చర్యలని పాఠకులు గమనించవలెను.

20వ తేదీ 'ఆంధ్రపత్రిక'లో వేంకటేశ్వర స్వామి సుప్రభాతం పోటీలో ప్రథమ బహుమానము కె. రామస్వామికి లభించినట్లు ప్రకటించితిమి. ఈ బహుమానము కుమారి కె. రామామణికి లభించినట్లు పాఠకులు గమనించవలెను.

అగ్రరాజ్య చతుష్టయ ప్రతినిధుల చర్చలు

పారిస్, మార్చి 24 : అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల ప్రతినిధులు మళ్లీ ఇవాళ కూడ చర్చనీయాంశప్రణాళికను నిర్ణయించే విషయంలో అభిప్రాయైక్యత ఎంతమాత్రమూ సాధించలేకపోయారు; ఈ ప్రతినిధులు సమావేశం ప్రారంభమై చేటితో సరిగ్గా 3 వారాలైంది; వీరింతవరకు మొత్తం 17 సార్లు కలుసుకొని సంప్రతింపులు జరిపారు. ఫ్రెంచి ప్రతినిధి అలెగ్జాండర్ పరోదీ నేటి సమావేశానికి అధ్యక్షతవహించారు; నిన్నటి సమావేశంలో ఎటూచ్చి ఎవరి అభిప్రాయాలను వారు మరింత విశదపరచడమే జరిగిందిగాని అభిప్రాయ భేదాలు మాత్రం అభిప్రాయ భేదాలుగానే నిల్చిపోయాయి అని పరోదీ అన్నాడు.

తరవాతి అధ్యక్షుడు ఆస్ట్రియా సంధి ఒడంబడికను చర్చకు తీసుకోవాలని ప్రతిపాదించగా, ఈ సమస్యనుగురించి ఇదివరకే తర్జనభర్జనలు చాలా జరిగాయనీ, అసలు మాత్రం మీదనే అభిప్రాయభేదం పరిష్కరించుకోలేకపోయిన తర్వాతి, ఈ అంశాన్ని ఏ మాటల్లో పొదగాలి అనేవిషయం ఇప్పుడు చర్చించటం అనవసరం అనీ రష్యన్ ప్రతినిధి గ్రోమికో అన్నాడు.

అంతట అమెరికన్ ప్రతినిధి డా॥ జెస్సప్ అందుకొని, విదేశాంగ మంత్రులు ఇతర విషయాలతోపాటు ఆస్ట్రియా విషయంకూడా చర్చించవలసి వుంటుందనీ, గ్రోమికో ఈ విషయాన్ని అసలు చర్చనీయాంశ ప్రణాళికలోకే రాకుండా అడ్డాలని ప్రయత్నిస్తూన్నట్టు కనపడుతోందనీ అధిక్షేపించాడు.

పిమ్మట బ్రిటిష్ ప్రతినిధి జేవిస్ ప్రసంగిస్తూ ఆస్ట్రేలియాతో సంధి ఒడంబడిక చేసుకోకుండా ఎలా తప్పించుకోవాలా అని రష్యా దొంగదార్లు తొక్కుతోందనీ, 1947 లో మాస్కోలో విదేశాంగ మంత్రులు చేసిన నిర్ణయాన్ని రష్యా పాటించక తీరదనీ అన్నాడు.

జేవిస్ ఈవేళ బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతించడానికి లండన్ వెళ్లాడు. ఆయన మళ్లా మంగళవారంనాడు పారిస్‌కు తిరిగి వస్తాడు.

జెక్ ప్రభుత్వ విధానం

మాజీ రాయబారి క్రాటోష్విల్ ఖండన

లండన్, మార్చి 29 : మాజీ జెక్ రాయబారి డా॥ క్రాటోష్విల్ జెకోస్లావియాలో ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులను చేసివేస్తున్నదని నిందించారు.

1945 లో తాను ఫాసిస్టులను వర్ణించిన మాటలనే ఊటంకించి, వీరి చర్యలు గూడా, వాటికి సహోదరులుగానే వున్నాయని ఆయన స్పష్టంచేశారు.

1945 ఫాసిస్టులను గూర్చి ఆయన అన్న మాటలు ఇవి. వ్యక్తికి, వ్యక్తికిమధ్య ద్వేషాన్ని పెంచడం, జాతిసత్వం, సిగ్గులేకుండా అబద్ధాలాడటం; హృదయకాఠిన్యం; బుద్ధిమాంద్యము.-ఇవి అన్నీ ఇప్పటి జెక్ కమ్యూనిస్టు పాలకులకు గూడా వర్తిస్తాయని ఆయన అన్నారు.

చైనా అనాథ శరణాలయం

కెనడా సన్యాసినులపై హత్యానేరం

లండన్, మార్చి 24 : చైనాలో కెనడా సన్యాసినులు నడుపుతున్న ఒక అనాథ శరణాలయంలో గత సంవత్సరం నూటికి 95 మంది శిశువులు చనిపోయారనీ, శరణాలయంలో చేరిన శిశువులను నానా హింసలుపెట్టి సన్యాసినులు ఇంచుమించు వారిని చేతులారా హత్యచేశారనీ, ఈ నేరానికిగాను రష్యన్ సన్యాసినులను అరెస్టుచేయడం జరిగిందనీ, న్యూస్‌వైనా వార్తాసంస్థ ఈవేళ ప్రకటించింది. అనాథ శిశువులు శరణాలయంలో చేరగానే సన్యాసినులు వారిని తీసికెళ్లి నెమ్మదివూరుతూ వుండే ఒక చీకటి కొట్టంలోకితోసి తాళం వేసేవారనీ, అట్లా ఒకరోజు గడిచినతర్వాత తాళంతీసి అప్పటికి యింకా సజీవంగావున్న వారెవరైనా వుంటే వాళ్లని బైటికి రానిచ్చేవాళ్లనీ, సన్యాసినులు శిశువులను చంపడానికి యింకా యిలాంటి తుచ్ఛ సాధనాలెన్నో అవలంభించేవారనీ, ఆ వార్తా సంస్థ ఆరోపించింది. కాంటన్‌లో పీపుల్స్ కోర్టులో ఈ సన్యాసినులను విచారణకు పెడతారట. ఈ ఆరోపణలు నమ్మశక్యంకాని కట్టుకథలనీ, సన్యాసినులను రక్షించడానికి చైనాలోని బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి సాయం తాము అర్థించామనీ కెనడా విదేశాంగమంత్రి ప్రకటించాడు.

హోలీపండుగ వసంతం విషాదాంతం

కొన్నూరు, మార్చి 24 : కొన్నూరు సీసాముల ప్రాంతంలో నేడు హోలీపండుగ (కామదహనం) ఉత్సవంలో ఇక్కడ నివసించే జనులలో రెండుపక్షములవారికి వసంతం చల్లుకొనుటలో సరసము విరసమైనది. సీసాములోని గురుద్వార ఆలయమునకు కొందరు సిక్కులు లారీలో పోతూఉండగా కొందరు యువకులు వారిమీద గొట్టములతో వసంతం జల్లిరి. అందుమీదమాటలు ఘాటుగా వచ్చాయి. అనంతరం మాటలు దాటి లాటి ప్రయోగంలోనికీ, రాళ్లు విసరడంలోనికి దిగింది. అటుపిమ్మట ఆనంద బాసువద్ద ఒక యువకుణ్ణి కత్తితో పొడవడం సంభవించిందనీ వానిని ఆస్పత్రికి చేర్చిరి. ఇది జరిగిన వెంటనే జిల్లా మేజస్ట్రేటు ఆప్రదేశానికి వెళ్లెను. కొట్లాటలు జరిగిన ప్రాంతంలో జనులెవ్వరూ తిరుగరాదని కర్ఫ్యూ ఉత్తరవు 24 గంటలవరకు అమలు పరచబడెను. పోలీసుల పహరా ఉంచబడెను. 6 గురికి గాయములయ్యెను అందులో ఒకనికి బాగాతీవ్రగాయము లయ్యెను. సిక్కులకు హిందువులకు మధ్య యీ కలహం జరిగింది. ఉభయపక్షముల వారిలోను చాలామంది అరెస్టు చేయబడిరి. కత్తితో పొడవబడినవాడు సిక్కుల కుర్రవాడు. అతనికి తీవ్రగాయం ఏమీ లేదు. పరిస్థితులు శాంతించినవి.

బొంబైలో ఎన్నికల సన్నాహాలు

కార్యకలాప సమన్వయం

కాంగ్రెస్ కార్యకర్తల చర్చలు

బొంబాయి, మార్చి 24 : రాబోవు ఎన్నికలలో పోటీచేసి గెలుచుటకుగాను బొంబాయి రాష్ట్రమునందలి నాల్గు రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘముల కార్యకలాపములను సమన్వయము చేయుటకై త్వరలో ఒకసంస్థను స్థాపింప నిశ్చయించి యున్నారు. ఈ సంస్థలో బొంబాయి ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి, నాల్గు రాష్ట్రీయ సంఘముల అధ్యక్షులు సభ్యులుగా నుందురు. బొంబాయి మంత్రులు, రాష్ట్రీయకాంగ్రెస్ సంఘముల అధ్యక్షులు, కార్యకర్తలు, శాసనసభ్యులు నేడు శ్రీ పాటిల్‌గారి అధ్యక్షతను సమావేశమై ఈ సంస్థనే ర్పరుచు నిర్ణయము గావించిరి. సభలో హోంశాఖమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ గారు ప్రసంగించుచు దేశములో కాంగ్రెసొక్కటే సుసంఘటితమైన పక్షమని, కాంగ్రెస్‌వాదులందరు ఏకమై పనిచేసిన యెడల ఎన్నికలలో కాంగ్రెసుకు విజయము కలుగునని చెప్పినట్లు తెలియుచున్నది. కాంగ్రెసుకు బలము, శక్తిపోయవలసిన ఆవశ్యకతను, నాల్గు రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘముల కార్యకలాపములను సమన్వయము చేయవలసిన ఆవశ్యకతను ఉపన్యాసకులు నొక్కి చెప్పిరని తెలియుచున్నది.

ఈసభ రేపుగూడ ముఖ్యమంత్రి నివాసములో జరుగును. నేటిసభకు ముఖ్యమంత్రి శ్రీ ఖేర్ గారు రాలేదు.

"చేమగ్గాలకు చేనూలు వాడండి"

బొంబైరాష్ట్ర ఖజానామంత్రి హితోపదేశం

బొంబాయి, మార్చి 24 : బొంబాయిరాష్ట్ర ఖజానామంత్రి వి. యల్. మెహతాగారు ప్రభుత్వ చేమగ్గముల నిర్వహణము మండలిని నేడు ఉపక్రమించుచు ఇట్లు చెప్పిరి:—

చేమగ్గములకు సప్లయి చేయుటకు తగినంత మిల్లు నూలు లభించుట లేదు. కనుక చేరాట్నముల మీద తీసిన నూలును చేమగ్గములకు విరివిగా ఉపయోగపరచవలెను. రాట్నపరిశ్రమకు, చేమగ్గముల నేతపరిశ్రమకు పరస్పర సహకారమేర్పడి అవి రెండూకలిసి పెంపొందవలెను. ఈ రెండు గృహపరిశ్రమలకు పొత్తును వృద్ధిచేయుటకు ప్రభుత్వము సహాయము చేయగలదని ఆశించుచున్నాను.

అ. భా. గృహపరిశ్రమల మండలియొక్క నిఘాస్థులను ఆ మేరదించుచున్నాను. చేమగ్గాల నేతపనివాండ్లకు ప్రోత్సాహము నొసంగి సాయం చేయుటకు సహకారసంఘములను ఏర్పాటు చేయవలెను. చేమగ్గాలకు కావలసిన సామగ్రులను సప్లయి చేయుటకును వారి సరకులను అమ్ముకుంటుటకును అప్పు లిచ్చుటకును యీ సహకార సంఘములు తోడ్పడగలవు.

చీపురుపల్లి తాలూకాలో ధాన్యం ధరలు పెరుగుదల

చీపురుపల్లి, మార్చి 21 : ఈతాలూకాలో ఈవారం ధాన్యంబస్తా ధర రు 65/-వరకు పెరిగినది. బియ్యం రు, 4 లకు 3 శేర్లు. రాగులు 8 శేర్లు రు. 1-8-0 చొప్పున అమ్ముచున్నారు. ఈ హెచ్చువెలకైనను చాలినంతగా తిండిగింజలు దొరకుటలేదు. కూలీలు, మధ్యతరగతివారి ఇండ్లలో వంటలు లేకయున్నవి. ప్రభుత్వము వంటనే రిలీఫుపనులు ఏర్పాటు చేయించకపోయిన పరిస్థితులు విషమించగలవని తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు ఎ. జె. స్వామిగారు వ్రాయుచున్నారు.

పాలకొండలో ధాన్యం ధరలు

పాలకొండ, మార్చి 21 : ఇచ్చట ధాన్యం కరిశె 1 కి రు. 900 చొప్పున అమ్ముచున్నందున ఎక్కువమంది పస్తులుంటున్నారనియు, నూలు సరఫరా కానందున పూర్తిగా నిర్వాహకులై వున్న చేనేత కార్మికులు నిరాహారులై వున్నారనియు జి. విశ్వనాథ్‌గారు తెలుపుచూ, ప్రభుత్వము సత్వరమే చౌకధరల డిపోలు స్థాపించకున్న ఆకలిచావులు తప్పవనుచున్నారు.

పార్వతీపురం ప్రజల దుస్థితి

పార్వతీపురం, మార్చి 21 : ఇచ్చట ప్రస్తుతము బియ్యం బస్తా 1 కి రు. 130/- మొదలు 135/-కు అమ్ముచున్నందున, ఆ వెలలకొనలేనివారిందరూ పస్తులుంటున్నారనియు, ఆరుమాసములనుండి మశూచివ్యాధి వ్యాపించి రోజుకు కనీసము పదిమంది చొప్పున చనిపోవుచున్నారనియు ఆ పంచాయతీ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు గాడి సూర్యనారాయణగారు వ్రాయుచున్నారు. ఇంటిపన్నులు నిరుటికంటె 5, 6 రెట్లు పెంచినప్పటికినీ మురుగుకాలువల విషయములో శ్రద్ధకానీ, రోసుల నిర్మూలనకు చర్యలుకానీ పంచాయతీబోర్డువారు తీసుకొనుట లేదనికూడా వ్రాసియున్నారు.

నగరిలో పశు ప్రదర్శనము

నగరి, మార్చి 24 : ఈ ఫిర్కా అభివృద్ధి శాఖ అధ్వర్యమున ఇచ్చట వ్యవసాయ, పశుప్రదర్శనము ఏర్పాటైనది. ఫిర్కా అభివృద్ధి సంఘాధ్యక్షుడు సి. రామచంద్రగార్లు ప్రదర్శనమును నిన్న ప్రారంభించిరి. ఉత్తమ శ్రేణికి చెందిన జంతువులకు జంతువైద్యశాఖవారు నిర్ణయించిన బహుమతులను సి. రామచంద్రగార్లు పంచిపెట్టిరి.

కె. వరదాచ్చారి, (ఎం. ఎల్. ఎ.) ఎ. కన్నయ్యనాయుడుగార్లు ఫిర్కా అభివృద్ధిని గురించి ప్రసంగించిరి. నేటి ప్రదర్శనశాలలో వ్యవసాయ, పశువైద్య, ఆరోగ్య, కుటీర పరిశ్రమ, స్త్రీ జనాభ్యుదయశాఖల కృషి ఫలితముగా తయారైన వస్తువులను ప్రదర్శించిరి

మున్సిపల్ ఎన్నికలనాడు చేయరాని పనులు

హైదరాబాదు పోలీస్ కమిషనరు నిషేధాజ్ఞ

హైదరాబాదు, మార్చి 24 : ఈనెల 29 వ తేదీనాడు హైదరాబాదు సికిందరాబాదు నగరాల్లో వలుసరూ తిరిగే బహిరంగ ప్రదేశమందెక్కడాగాని ఎవ్వరూ కత్తులూ, కఠారులూ, లాఠీలూ, కఱ్ఱలూ మొదలైనవి చేతిబట్టుకొని తిరుగరాదనీ, అలాగే రాళ్ళూ రప్పలూ మరి తదితర అస్త్రశస్త్రాదులు పోగుచేయడంగాని మోసుకొని తిరగడంగాని పనిమీరా చేయరాదంటూ హైదరాబాదు పోలీసు కమిషనరు ఇవాళ ఒక నిషేధాజ్ఞ జారీచేశారు.

హైదరాబాదు సికిందరాబాదు మునిసిపల్ కార్పొరేషను ఎన్నికలు 29-వ తేదీ నాటికి నిర్ధారణ చేయబడినవి.

29 వ తేదీ నాడు ఉభయనగరాల్లోనూ పోలింగుపాకలకు 50 గజాల పరిధిలో ఎవ్వరుగాని, ఎలాంటి ప్రచార ప్రభావ వాక్యాలూ గొంతెత్తి ఉద్ఘాటించరాదనీ, కేకలు వేయరాదనీ, పాటలు పాడరాదనీ, ఇత్యాదులైన కార్యాలేమీ చేయరాదని మరియొక ఉత్తరువు చేశాడు.

'పిండిమరలను ప్రోత్సహించవద్దు'

ఆదిలాబాద్ జిల్లాప్రజలకు వినోబాభావే ఉద్బోధ

సికింద్రాబాదు, మార్చి 24: ఆచార్య వినోబాభావే ఆదిలాబాద్ జిల్లాలోని గూడి అనే గ్రామంలో ఉపన్యసిస్తూ ప్రజలు పిండిమరలను ప్రోత్సహించరాదని ఉద్బోధించారు. పిండిమరల ఫలితముగా దేశంలో వ్యాధులు ప్రబలుతున్నవనీ, చేతితో దంచి తయారుచేసిన పిండి ఉత్తమమైనదనీ చెప్పారు. ఆచార్య వినోబాభావేగ్రామాలలో సర్వోదయ కార్యక్రమం ఏవిధంగా వున్నదీ పరిశీలించడానికి కాలినడకను యాత్ర సాగిస్తున్నారు. (యు. పి. ఐ.)

నల్గొండ జిల్లాలో ధాన్యం ధరలు

నల్గొండ, మార్చి 20: ఈ జిల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షుడు రావిటి దత్తగణేశ్వర సిద్ధాంతి గారిట్లు వ్రాయుచున్నారు.

భువనగిరి, రాజేన్నపేట, దేవరకొండ మొదలగు తాలూకాలలోని చేనేత పారిశ్రామికులు తిండిగింజలు దొరకక నానాబాధలు పడుచున్నారు. వస్త్రం మణుగు 1 కి రు. 30/- సజ్జలు మణుగు 1 కి రు. 36/- చొప్పునకూడ దొరుకుట లేదు. కాలినంత నూలు లేక చేయగలిగినంత పని దొరుకక, తిన తిండిలేక, చేతి కాసులేక చేనేత కార్మికులు పడుతున్న ఇబ్బందులును ప్రభుత్వము ఏ విధముగానైన నివారించ వలెను.

'పాకిస్తాన్ పరిశ్రమలు'

వాణిజ్య వర్గాలకు ప్రధాని లియాకతాలీ విజ్ఞప్తి

కరాచీ, మార్చి 24: పాకిస్తాన్ ప్రధాని లియాకతాలీఖాన్ గత రాత్రి యిక్కడ పాకిస్తాన్ వాణిజ్యమండలి వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, పాకిస్తాన్‌లోని పెట్టుబడిదారులు వాణిజ్య రంగంలో చూపిస్తున్నంత చొరవ పారిశ్రామిక రంగంలో చూపడం లేదనీ, ఈ మాట యితరత్రాకంటే తూర్పు బెంగాలు విషయంలో ముఖ్యంగా వర్తిస్తుందనీ అన్నారు. తూర్పు పాకిస్తాన్ పశ్చిమ పాకిస్తాన్లు సహకరించి దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధిలోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. పాకిస్తాన్ ప్రభుత్వం విధానాలు నేడు ఆర్థికాభివృద్ధికి ఆటంకంగా ఉన్నాయనేమాట తాను అంగీకరించనని ఆయన అన్నారు.

ఆజాద్ కాశ్మీర్ నాయకుని రాజీనామా

కరాచీ, మార్చి 24: పాకిస్థాన్ కాశ్మీరులో నెలకొల్పిన అజాద్ కాశ్మీర్ ఉద్యమ నాయకుడు చౌదరీఫజల్‌అబ్బాస్ రాజీనామా ఇచ్చాడని కరాచీపత్రిక 'ఎహ్‌సాన్' నేటి ఉదయం ప్రకటించింది.

రావల్పిండినుంచి ఈ కిందివార్తవచ్చినట్లు ఆ పత్రిక ప్రకటించింది.

"అజాద్ కాశ్మీర్ ఉద్యమ సేనాని ఫజల్ అబ్బాస్ రాజీనామా ఇచ్చినట్లు తెలియవచ్చినది. ఈ ఉద్యమం ఇకనుంచి అబ్బాస్‌చే నియమించబడ్డ ఒక కమిటివల్ల నడిపించబడుతుంది. తన కార్యదర్శి యూసఫ్‌ను ఈ కమిటీ సమావేశకర్తగా అబ్బాస్ నియమించినట్లు తెలుస్తున్నది. అందులో మిగిలిన ఇద్దరు సభ్యులూ ఒకరు అజాద్ కాశ్మీర్ ప్రభుత్వాధిపతిగానూ, మరొకరు జమ్మూ-కాశ్మీర్ ముస్లిం కాన్ఫరెన్సు అధ్యక్షుడుగానూ వ్యవహరిస్తారు."

ధీరుభాయి దేశాయి అంత్యక్రియలు

బెర్న్, మార్చి 24 : స్విట్జర్లాండులో భారత రాయబారి కీ॥ శే॥ శ్రీ ధీరుభాయ్ దేశాయ్ అంత్యక్రియలు నేడు ఇచ్చట వేదోక్తంగా జరిగాయి.

ఈ అంత్యక్రియలకు స్విస్ అధ్యక్షుడు పెటిట్‌పియర్, రక్షణ మంత్రి కార్లిన్‌బెల్ట్ ప్రధాన న్యాయాధిపతి, ఇంకా ఇతర మంత్రులు హాజరయినారు. రష్యా, చైనా, బ్రిటన్, ఈజిప్టు రాయబారులు గూడా హాజరైనారు. ప్రజలుగూడా ఎంతోమంది వచ్చి ఈ అంత్యక్రియలను తిలకించారు. శ్రీ ఎస్. ఎన్. బాల్టివాలా మాటలాడారు.

గురువారం నుంచి ఇచ్చట మన రాయబారి కార్యాలయం మూయబడి వుంది. తిరిగి దాన్ని మంగళవారం నాడు తెరుస్తారు. శ్రీ ఎ. ఎస్. ధార్ తాత్కాలికంగా ఆ పదవిని నిర్వహిస్తూ వుంటారు.

Edited, Printed & Published by
S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.

మలయా భారతీయులపై పోలీసుల హింస

దౌర్జన్యవాదులకు తోడ్పాటు

నేరంపై విచారణ

కౌలాలంపూరు, మార్చి 23: దౌర్జన్యవాదులకుగాను సప్లయిలు పోగుచేసెనను నేరమును 19 ఏండ్ల భారతి ఎస్టేట్ కూలీ సెల్లా పెరుమాళుపై అరోపించియున్నారు. ఈ కేసు యిప్పుడు సుప్రీమ్‌కోర్టులో విచారణయందున్నది. పోలీసుస్టేషనులో నల్గురు అపరాధ పరిశోధకులు తన్ను నానాహింసలు పెట్టి తనచేతి బలవంతముగా తమకు యిష్టమైన వాఙ్మూలమును వ్రాయించిరని సెల్లా పెరుమాళ్ కోర్టులో చెప్పెను. దౌర్జన్యవాదులకుగాను తాను బియ్యము, చేపల ఆవకాయ సేకరించెనని తాను యిచ్చియుండిన వాఙ్మూలము బలవంతమువల్ల నేయని ఆయన చెప్పెను. ప్రశ్నలు వేయుటకుగాను తన్ను పోలీసు స్టేషనుకు తీసికొని వెళ్లినప్పుడు యీ అపరాధ పరిశోధకులు తన చెంపపై కొట్టిరని, సున్నీమడిమతో పొడిచిరని శెప్పెల్లుతీసికొని తన వేళ్ళ మధ్య భాగమునను నుంచి వ్రాయవలసిన దని బలవంతపెట్టిరని, తాను చెప్పినట్లు వ్రాసిన యెడల వదలిపెట్టెదమని చెప్పిరని, దౌర్జన్యవాదులకొరకే తాను ఆహారపదార్థములను సేకరించెనను మాటలు వారు బలవంతముగా వ్రాయించిరని సెల్లా పెరుమాళ్ చెప్పెను.

ఆహారపదార్థములతో కూడియున్న గదిలో గత జనవరిమాసములో పెరుమాళును అరెస్టుచేసిరని ప్రాసిక్యూషనువారు చెప్